పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 బుధవారం 18- 03 - 2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04


# అర్హులకు ఈనెల 15 లోపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు మంత్రి పొంగులేటి

- ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితులను ఆదుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.
- పేదలకు అక్రమంగా ప్రభుత్వ భూములు కట్టబెట్టారని వాటినే ప్రస్తుతం స్వాదీనం చేసుకుంటున్నామని చెప్పారు.
- ఇళ్ల కూల్చివేతల విషయంలో కొందరు రాజకీయ నాయకులు తమకు తోచినట్లు మాట్లాడుతున్నారని ఫైరయ్యారు.
- సామాజిక, ఆర్థిక సర్వేలో అర్హులను మాత్రమే గుర్తిస్తున్నామని తెలిపారు.
- అక్కడ ఇల్లు కట్టుకున్న వారిలో కొందరు ప్రభుత్వోద్యోగులున్నారని చెప్పారు.


2లో

ఈనెల 15 లోపు అర్హులను గుర్తించి స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పేదల ఆశీర్వాదంతో తమ ప్రభుత్వం ఏర్పడిందని. ఎవరికీ తాము అన్యాయం చేయమని అన్నారు. కొందరు దళారులు.. పేదలకు అక్రమంగా ప్రభుత్వ భూములు కట్టబెట్టారని వాటినే ప్రస్తుతం స్వాదీనం చేసుకుంటున్నామని చెప్పారు. ఖమ్మం శివారు వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారం రాజకీయ దుమారానికి కారణమైన సంగతి తెలిసిందే.

## కాలేజీ అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు, మహిళలకు ఏసీ బస్సుల్లో ఫ్రీ జర్నీ.. రేవంత్ కీలక ప్రకటన



2లో

18 ఏళ్లు నిండి కాలేజీకి వెళ్లే విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు పంపిణీ చేస్తామని, త్వరలో రానున్న ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని సీఎం రేవంత్ వెల్లడించారు.

2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో డీజిల్ బస్సులు తొలగించి.

ప్రజాభవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం పాల్గొని ఈ మేరకు ప్రకటన చేశారు

బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తారని వారిని చిన్నచూపు చూస్తారు.


## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానంఎన్ని గంటలు చర్చించనున్నారంటే



లోకసభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంతో మంగళవారం సభ దద్దరిల్లింది. స్పీకర్ పట్ల విపక్షాలు ఇంతటి కఠిన నిర్ణయం తీసుకోవడం వెనుక అనేక బలమైన కారణాలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. - మిగతా 2 లో

## 'యూరప్ అడిగితే.. ఆయిల్, గ్యాస్ వెంటనే పంపిస్తాం': పుతిన్ బంపరాఫర్

- « పశ్చిమాసియాలో యుద్ధం మరింత ఎక్కువవుతున్న వేళ.
- « ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఐరోపాకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ఆసక్తికరమైన ప్రతిపాదన చేశారు.
- « రష్యాపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు తీసుకురాకూడదని ఆయన స్పష్టమైన షరతు విధించారు.



- « 'ఐరోపా కంపెనీలు లేదా కొనుగోలుదారులు మాతో దీర్ఘకాలిక, స్థిరమైన సహకారాన్ని కోరుకుంటే
- « రష్యా చమురు, గ్యాస్‌పై ఉన్న ఆంక్షలను ఐరోపా సమాఖ్య వెంటనే ఎత్తివేయాలని ఆయన కోరారు.

ప్రపంచ దేశాల కళ్లు రష్యా వైపు మళ్లుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు చేయడంతో చమురు ధరలు భారీగా పెరిగిపోయాయి.

- మిగతా 2 లో

## "త్వరలోనే యుద్ధం ముగుస్తుంది": ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణలపై డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు



పశ్చిమాసియా రణక్షేత్రంలో గంటగంటకూ మారుతున్న పరిణామాలు ఇప్పుడు ప్రపంచాన్ని ఉత్కంఠకు గురిచేస్తున్నాయి.

మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధం 'చాలా త్వరగా' ముగిసిపోతుందని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు.

ఇరాన్ నౌకాదళం, వాయుసేన పూర్తిగా ధ్వంసం అయ్యాయని, వారి సైనిక శక్తి ఇప్పుడు శూన్యమని ట్రంప్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఇరాన్ పాలకులకు ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు - మిగతా 2 లో

## తిరుపతి జిల్లాకు తీపికబురు ఇండస్ట్రియల్ హబ్‌గా ఆ ప్రాంతం నారా లోకేష్ ట్వీట్

**తిరుపతి జిల్లాలోని నాయుడుపేట ప్రాంతం పారిశ్రామిక కేంద్రంగా రూపుదిద్దుకుంటోందంటూ మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.**

**ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంటున్నాయి.**

**"తిరుపతి జిల్లాలోని నాయుడుపేట వేగంగా ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.**

**మరోవైపు ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థకు 269 ఎకరాల భూములను సైతం ఏపీ ప్రభుత్వం సమకూర్చింది.**

**అలాగే సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టం నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్కులో అభివృద్ధి చెందుతుందని అధికారులు చెప్తున్నారు.**

**ఈ పెట్టుబడులతో 5 గిగావాట్ల సిలికాన్ ఇంగోట్ , నాలుగు గిగావాట్ల టాప్‌కాన్ సోలార్ సెల్ యూనిట్‌ను ఏపీలో ఏర్పాటు చేయనుంది.**


2లో

నాయుడుపేటలో ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ హౌసింగ్ ప్రాజెక్టు ప్రారంభించిన నేపథ్యంలో నారా లోకేష్ ఈ ట్వీట్ చేశారు. నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థతో పాటుగా పలు సంస్థలు ముందుకు వచ్చాయంటూ నారా లోకేష్ వాటి వివరాలను పంచుకున్నారు. పోర్టుకు సమీపంలో ఉండటం నాయుడుపేటకు కలిసివస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నాయుడుపేటలో ప్రీమియర్ ఎనర్జీస్ హౌసింగ్ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే తిరుపతి జిల్లా నాయుడుపేటలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చాయి. నాయుడుపేటలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రీమియర్ ఎనర్జీస్, సిర్మా ఎస్‌జీఎస్, వెబ్‌సోల్, ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ వంటి సంస్థలు ముందుకు వచ్చాయి. ఈ విషయాన్ని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. నాయుడుపేట మేజర్ ఇండస్ట్రియల్ హబ్‌గా రూపాంతరం చెందుతోందంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. నాయుడుపేటలో ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ హౌసింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన నేపథ్యంలో.. నారా లోకేష్ ఈ ట్వీట్ చేశారు. "తిరుపతి జిల్లాలోని నాయుడుపేట వేగంగా ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.

## పశ్చిమాసియా యుద్ధంపై పార్లమెంట్‌లో కేంద్రం కీలక ప్రకటన

గత నెల 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త ఆపరేషన్‌తో యుద్ధం మొదలైంది.

ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికాల మధ్య యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకున్న పరిస్థితులపై పార్లమెంట్‌లో కేంద్రం సోమవారం కీలక ప్రకటన చేసింది.

చర్చలు, దౌత్యపరమైన చర్యలే ఇటువంటి పరిస్థితులకు పరిష్కారమని, భారత్ పదే పదే ఇదే చెబుతుందని జై శంకర్ ఉద్ఘాటించారు.

దాడుల్లో ఇరాన్ కీలక నేతలు సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు.


2లో

దేశ ప్రజల ప్రయోజనాలకే ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుంది.

సాంకేతికత మనిషికి వరమా శాపమా అనే చర్చను మరోసారి తెరపైకి తెచ్చింది సూరత్ ఘటన. ఇద్దరు కాలేజీ విద్యార్థినులు చాట్‌జీపీటీ ద్వారా ఆత్మహత్య మార్గాలను వెతికి, ఒక ఆలయ వాష్‌రూమ్‌లో తనువు చాలించడం ఇప్పుడు టెక్ ప్రపంచాన్ని కుదిపేస్తోంది. ఈ ఘోరంపై ఎలాన్ మస్క్ స్పందిస్తూ చేసిన ఒక్క మాట..

## చాట్‌జీపీటీ సాయంతో.. గుడిలోని బాత్రూంలో ఇద్దరు యువతుల ఆత్మహత్య, స్పందించిన మస్క్


2లో

ఇద్దరు కాలేజీ విద్యార్థినులు చాట్‌జీపీటీ ద్వారా ఆత్మహత్య మార్గాలను వెతికి, ఒక ఆలయ వాష్‌రూమ్‌లో తనువు చాలించడం ఇప్పుడు టెక్ ప్రపంచాన్ని కుదిపేస్తోంది.

ముఖ్యంగా చాట్ జీపీటీ సాయంతో గుడిలోని బాత్రూంలో వారు ప్రాణాలు తీసుకోవడం

దీంతో వారు ఆలయ వాష్‌రూమ్‌లోకి వెళ్లినట్లు తేలింది

పోలీసుల ప్రాథమిక విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి.

## స్కూలుకు వెళ్లేందుకు చిన్నారుల కష్టాలు.. కదిలిపోయిన పవన్ కళ్యాణ్.. గంటల్లోనే..

సోషల్ మీడియాలో తన దృష్టికి వచ్చే అంశాలపై సత్వరమే స్పందించే పవన్ కళ్యాణ్..
ఈ వీడియోపై స్పందించిన పవన్ కళ్యాణ్ వెంటనే ఆ ఊరికి రోడ్డు మంజూరు చేయించారు



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి వేగంగా నిర్ణయం తీసుకున్నారు. సోషల్ మీడియాలో తన దృష్టికి వచ్చే అంశాలపై సత్వరమే స్పందించే పవన్ కళ్యాణ్.. ఈ క్రమంలోనే విద్యార్థుల కష్టాలను చూసి వెంటనే ఓ ఊరికి రోడ్డును మంజూరు చేయించారు. - మిగతా 2 లో

## చమురు సంక్షోభం.. చైనా ఎందుకు భయపడట్లేదు



చైనాలో పెరిగిన ఎలక్ట్రిక్ వాహనాల వాడకం వల్ల చమురుపై ఆధారపడటం తగ్గింది.

- మిగతా 2 లో

## తిరుపతి జిల్లాకు తీపికబురు..

## ఇండస్ట్రియల్ హబ్‌గా ఆ ప్రాంతం. నారా లోకేష్ ట్వీట్

వంటి ప్రముఖ కంపెనీలు బలమైన ఉనికిని ఏర్పరుస్తున్నాయి. ప్రీమియర్ ఎనర్జీస్ ఈ ప్రాంతంలో సామాజిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి గృహనిర్మాణ ప్రాజెక్టును ప్రారంభించడం పట్ల సంతోషిస్తున్నాను. ఈ చొరవ శ్రామిక శక్తికి స్థిరమైన జీవన వాతావరణాన్ని సృష్టించడంలో సహాయపడుతుంది, పాఠశాలలు, ఆరోగ్య సంరక్షణ, అవసరమైన సౌకర్యాలను పొందవచ్చు" అంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. మరోవైపు ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ ఏపీలో రూ.5,942 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ పెట్టుబడులతో 5 గిగావాట్ల సిలికాన్ ఇంగోట్ , నాలుగు గిగావాట్ల టాప్‌కాన్ సోలార్ సెల్ యూనిట్‌ను ఏపీలో ఏర్పాటు చేయనుంది. నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్క్‌లో ఈ యూనిట్ ఏర్పాటు చేయనున్నారు. దీనిద్వారా 3,500 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. అలాగే సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టం నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్కులో అభివృద్ధి చెందుతుందని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థకు 269 ఎకరాల భూములను సైతం ఏపీ ప్రభుత్వం సమకూర్చింది. ఏపీఐఐసీ ద్వారా ఈ భూమిని అందించింది. నాయుడుపేట ప్రాంతం పోర్టుకు సమీపంలో ఉండటంతో ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ నాయుడుపేటలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. దేశంలోనే 2వ అతిపెద్ద సోలార్ సెల్, మాడ్యూళ్ల తయారీ సంస్థ అయిన ప్రీమియర్ ఎనర్జీస్ రాష్ట్రానికి రావడం గర్వంగా ఉందంటూ నారా లోకేష్ అప్పట్లో ఈ వివరాలను వెల్లడించారు. ఏపీ యువతకు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగవుతాయని పేర్కొన్నారు.

## పశ్చిమాసియా యుద్ధంపై పార్లమెంట్‌లో కేంద్రం కీలక ప్రకటన

గత నెల 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త ఆపరేషన్‌తో యుద్ధం మొదలైంది.దీంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఖతార్ వంటి గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలను ఇరాన్ టార్గెట్ చేస్తోంది. దీంతో ఆ దేశాల్లో ఉపాధి, ఉద్యోగం కోసం వెళ్లిన భారతీయులు, పర్యాటకులుపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో వారిని స్వదేశానికి తీసుకొచ్చే ప్రయత్నాలు భారత్ చేపట్టింది. ఇదే విషయం కేంద్ర విదేశాంగ మంత్రి రాజ్యసభలో ప్రకటన చేశారు. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికాల మధ్య యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకున్న పరిస్థితులపై పార్లమెంట్‌లో కేంద్రం సోమవారం కీలక ప్రకటన చేసింది. రాజ్యసభలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జై శంకర్ మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో పరిణామాలు అందర్నీ ఆందోళనకు గురిచేస్తున్నాయని తెలిపారు. అక్కడ పరిస్థితులపై ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటికప్పుడు సమీక్ష జరుపుతున్నారని ఆయన వెల్లడించారు. చర్చలు, దౌత్యపరమైన చర్యలే ఇటువంటి పరిస్థితులకు పరిష్కారమని, భారత్ పదే పదే ఇదే చెబుతుందని జై శంకర్ ఉద్ఘాటించారు. "ఉద్రిక్తతలు, సంక్షోభ సమయంలో దౌత్యమార్గాలు, చర్చలు ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని భారత ప్రభుత్వం ఫిబ్రవరి 20న ఓ ప్రకటన విడుదల చేసింది. పశ్చిమాసియాలో నెలకున్న పరిస్థితులు మన అందరికీ ఆందోళన కలిగిస్తున్నాయి.. ఎప్పటికప్పుడు వాటిపై ప్రధాని సమీక్ష జరుపుతున్నారు.. దాడుల్లో ఇరాన్ కీలక నేతలు సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు.. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు భారత వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలపైన తీవ్ర ప్రభావం చూపుతాయి. మనదేశ ఇంధన భద్రతకు గల్ఫ్ దేశాలు ఎంతో కీలకం... మన దేశీయ అవసరాలకు కావాల్సిన చమురు, గ్యాస్ అక్కడ నుంచే వస్తోంది. అంతేకాదు, గల్ఫ్ దేశాల్లో లక్షలాది మంది భారతీయులు ఉపాధి పొందుతున్నారు. మా ఆందోళన అంతా వారి గురించే.. అక్కడ చిక్కుకున్న వారిని స్వదేశానికి తీసుకొచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం... దేశ ప్రజల ప్రయోజనాలకే ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుంది. దీనికి అవసరమైనచోట మన ఆయిల్ కంపెనీల ప్రయత్నాలకు దౌత్యమార్గాల్లో మద్దతు ఇచ్చాం" అని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. గత పది రోజులుగా ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ మధ్య దాడులతో పశ్చిమాసియా రగులుతోంది. సౌదీ, యూఏఈ, కువైట్ సహా గల్ఫ్ దేశాల్లో అమెరికా సైనిక, వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడుతోంది. ఆయా దేశాల్లోని అంతర్జాతీయ విమానాశ్రయాల వద్ద పేలుళ్ల ఘటనలతో విమానాలు నిలిచిపోయి.. వేలాది మంది భారతీయులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక విమానాలను నడుపుతోంది. గత నెల తూర్పు నౌకాదళ కేంద్రం విశాఖపట్నంలో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, మిలాన్ 2026లో పాల్గొని స్వదేశానికి తిరిగి వెళ్తోన్న ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ డెనాపై జలాంతర్గామితో అమెరికా దాడిచేసి ముంచేసిన సంగతి తెలిసిందే. మరో యుద్ధ నౌక ఐరిస్ లావన్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఇరాన్ అభ్యర్థన మేరకు దానికి భారత్ ఆశ్రయం కల్పించింది. కొచ్చి పోర్టులో ఆ నౌకను నిలిపేందుకు అనుమతి ఇచ్చింది. దీనిపై కూడా రాజ్యసభలో జైశంకర్ మాట్లాడారు. "ఇటువంటి క్లిష్ట సమయంలో ఇరాన్‌తో సంప్రదింపులు జరపడం కష్టంగా ఉంది... యుద్ధనౌకకు ఆశ్రయం ఇచ్చినందుకు భారత్‌కు ఇరాన్ కృతజ్ఞతలు తెలిపింది" అని విదేశాంగ మంత్రి వెల్లడించారు. అంతర్జాతీయ ఇబ్బందులు ఉన్నా.. మానవతా దృక్పథంతోనే డ్యాకింగ్‌ను అనుమతి ఇచ్చినట్టు గతంలోనే జైశంకర్ చెప్పారు.

## చాట్‌జీపీటీ సాయంతో.. గుడిలోని బాత్రూంలో

## ఇద్దరు యువతుల ఆత్మహత్య, స్పందించిన మస్క్

ఏఐ భద్రతా ప్రమాణాల పట్ల పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. అసలు ఆ యువతుల సెర్చ్ హిస్టరీలో ఏముంది వారిని ఆత్మహత్యకు ప్రేరేపించిన అంశాలేంటి ఆ పూర్తి వివరాలు మీకోసం కృత్రిమ మేధ సాయంతో ఇద్దరు యువతులు ప్రాణాలు తీసుకున్న ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. గుజరాత్‌లోని సూరత్‌లో చోటుచేసుకున్న ఈ విషాదకర ఉదంతంపై టెక్ దిగ్గజం, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ స్పందించారు. ముఖ్యంగా చాట్ జీపీటీ సాయంతో గుడిలోని బాత్రూంలో వారు ప్రాణాలు తీసుకోవడంపై.. ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత భయానకమైన విషయమంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. అసలేం జరిగిందంటే.. సూరత్‌కు చెందిన 18, 20 ఏళ్ల వయసు కల్గిన ఇద్దరు యువతులు ప్రాణ స్నేహితులు. గత శుక్రవారం కాలేజీకి వెళ్లిన వారు సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. వారి ఫోన్లను ట్రాక్ చేయగా.. సూరత్‌లోని ప్రసిద్ధ స్వామినారాయణ ఆలయం వద్ద వారి లొకేషన్ చూపించింది. దీంతో వెంటనే వారు ఆలయానికి చేరుకున్నారు. అక్కడే ఆలయ ఆవరణలో వారి స్కూటర్ పార్క్ చేసి ఉండటాన్ని గుర్తించిన పోలీసులు.. సీసీటీవీ దృశ్యాలను పరిశీలించారు. దీంతో వారు ఆలయ వాష్‌రూమ్‌లోకి వెళ్లినట్లు తేలింది. అయితే లోపలికి వెళ్లిన వారు ఎంతకూ బయట రాలేదు. దీంతో పోలీసులే బాత్రూం లోపలికి వెళ్లి చూడగా ఇద్దరూ విగతజీవులుగా పడి ఉన్నారు. సెర్చ్ హిస్టరీలో బయటపడ్డ భయంకర నిజాలు.. అయితే వారిద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి వారి కుటుంబ సభ్యులకు విషయా తెలిపారు. ఆపై వారు ఎలా చనిపోయారోనని విచారణ జరపగా.. పోలీసుల ప్రాథమిక విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. యువతుల మృతదేహాల వద్ద అనస్థీషియా బాటిల్స్, సిరంజీలు లభించాయి. సూరత్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌పీ గోహిల్ తెలిపిన వివరాల ప్రకారం.. యువతుల ఫోన్లను అన్‌లాక్ చేసి చూడగా, వారి చాట్‌జీపీటీ సెర్చ్ హిస్టరీలో "ఆత్మహత్యకు ఏ డ్రగ్స్ వాడాలి", "సులభంగా ప్రాణాలు ఎలా తీసుకోవాలి " వంటి ప్రశ్నలు ఉన్నాయి. గతంలో ఒక మహిళ అనస్థీషియా ఇంజెక్ట్ చేసుకుని ఆత్మహత్య చేసుకున్న వార్తకు సంబంధించిన స్క్రీన్ షాట్ కూడా వారి గ్యాలరీలో కనిపించింది. చాట్‌జీపీటీ ఇచ్చిన సమాచారంతోనే వారు ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించగా.. ఈ వార్త నెట్టింట వైరల్ అయింది. అయితే తాజాగా ఈ ఘటనపై ఎక్స్ వేదికగా ఎలాన్ మస్క్ స్పందించారు. భయంకరమైన వార్త అంటూ ఒక్క ముక్కలో తన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఓపెన్ ఏఐ సంస్థతో న్యాయపోరాటం చేస్తున్న మస్క్.. చాట్‌జీపీటీ వంటి ఏఐ సాధనాలు ఎంత ప్రమాదకరంగా మారుతున్నాయో ఈ ఘటనతో నిరూపితమైందని పరోక్షంగా విమర్శించారు. తన ఏఐ చాట్‌బాట్ వల్ల ఇప్పటివరకు ఎవరూ ఆత్మహత్య చేసుకోలేదని, కానీ చాట్‌జీపీటీ వల్ల ఇలాంటి ప్రాణాలు పోతున్నాయని గతంలోనే ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## చమురు సంక్షోభం.. చైనా ఎందుకు భయపడట్లేదు

ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు మండుతున్నా ఇరాన్ నుంచి 90 ఆయిల్‌ను కొనే చైనా మాత్రం పెద్దగా ఆందోళన చెందట్లేదు. దీనికి కారణం ఆ దేశం నిల్వ చేసుకున్న 1.4 బిలియన్ బ్యారెళ్ల అత్యవసర నిల్వలే. అలాగే చైనాలో పెరిగిన ఎలక్ట్రిక్ వాహనాల వాడకం వల్ల చమురుపై ఆధారపడటం తగ్గింది. ఒకవేళ గల్ఫ్ దేశాల్లో సరఫరా నిలిచినా రష్యా నుంచి దిగుమతులు పెంచుకునే వెసులుబాటు ఉండటంతో చైనా ఈ చమురు సంక్షోభాన్ని తట్టుకోగల ధీమాతో ఉంది.. కానీ దాని లక్ష్యం మాత్రం చైనా నిర్మిస్తున్న ఆర్థిక కోటపైనే అని నిపుణులు చెబుతున్నారు. ఇరాన్‌పై అమెరికా యుద్ధానికి దిగడం వెనుక అసలు రహస్యం మనకు తెలియని ఒక బ్యాంక్ ఖాతాలో దాగి ఉందని అంటున్నారు. ముఖ్యంగా 'బ్యాంక్ ఆఫ్ కున్లున్' ద్వారా చైనా సృష్టించిన డాలర్ రహిత సామ్రాజ్యం అమెరికా ఆర్థిక పునాదులను కదిలిస్తోంది. మలేషియా లేబుళ్లతో ఇరాన్ చమురును తరలించడం నుంచి యువాన్లతో చైనా వస్తువులను కొనడం దాకా సాగుతున్న ఈ 'సీక్రెట్ లూప్' కథ ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఇరాన్‌పై అమెరికా జరుపుతున్న దాడుల వెనుక కేవలం రాజకీయ కారణాలే ఉన్నాయని అనుకుంటే పొరపాటే. దీని వెనుక ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసించే డాలర్ ఆధిపత్యాన్ని సవాల్ చేసే ఒక భారీ ఆర్థిక కుట్ర ఉందని కూడా నిపుణులు విశ్లేషిస్తున్నారు. చైనాలోని ఒక చిన్న వాణిజ్య బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ కున్లున్ కేంద్రంగా సాగుతున్న ఈ రహస్య లావాదేవీలే ఇప్పుడు అగ్రరాజ్యానికి కంటగింపుగా మారాయి.

# అర్హులకు ఈనెల 15 లోపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు: మంత్రి పొంగులేటి

పేదల ఇళ్లను అక్రమంగా కూల్చేశారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం ఆ ఆరోపలను కొట్టిపడేస్తోంది. ప్రభుత్వ భూములను కొందరు కబ్జాలు చేసి పేదలకు అక్రమంగా అంటగట్టారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్వాసితులుగా మారిన వారికి రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పింది. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. వినోబాభావే నగర్ భూదాన్ భూముల్లో తొలగించిన ఇళ్ల నిర్వాసితుల్లో నిరుపేదలు ఉన్నమాట వాస్తవమేనని ఆయన అంగీకరించారు. అర్హులకు ఈ నెల 15 లోపు నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇళ్ల కూల్చివేతల విషయంలో కొందరు రాజకీయ నాయకులు తమకు తోచినట్లు మాట్లాడుతున్నారని ఫైరయ్యారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కొందరు ఎనిమిదేళ్ల క్రితం, మరికొందరు ఏడెనిమిది నెలల క్రితం మొత్తం 720 కుటుంబాలు గృహాలు నిర్మించుకొని నివసిస్తున్నాయని చెప్పారు. కూల్చివేత అనంతరం పూర్తి స్థాయిలో సర్వే చేయడంతో అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. అక్కడ ఇల్లు కట్టుకున్న వారిలో కొందరు ప్రభుత్వోద్యోగులున్నారని చెప్పారు. కొద్దిమంది గతంలో ఇందిరమ్మ ఇళ్లు పొందారని, మిగిలిన వారిలో పేదలు ఉన్నట్లు తెలిపారు. పేదల దీవెనతో ఏర్పడిన ప్రభుత్వంలో ఎవరికీ అన్యాయం చేయొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు వెల్లడించారు. వెలుగుమట్లలో పేదలు ఉచితంగా ఈ ఇళ్లను నిర్మించుకోలేదని చెప్పారు. రూ.30 వేలతో మొదలుపెట్టి రూ.8 లక్షల వరకు అక్కడ స్థానిక నాయకులు అక్రమంగా వసూలు చేశారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. సామాజిక, ఆర్థిక సర్వేలో అర్హులను మాత్రమే గుర్తిస్తున్నామని తెలిపారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా వారికి నివాస స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రాంతంలో పూర్తి స్థాయి మౌలిక వసతులతో పాటు అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ బడి ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. దళారుల మాటలు నమ్మి మోసపోయామని బాధితులే మొరపెట్టుకున్నారని చెప్పారు. పేదల నుంచి అక్రమంగా వసూలు చేసిన సొమ్మును తిరిగి బాధితులకు ఇప్పిస్తామన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. నిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.

# కాలేజీ అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు, మహిళలకు ఏసీ బస్సుల్లో ఫ్రీ జర్నీ.. రేవంత్ కీలక ప్రకటన

పూర్తిగా ఈవీ బస్సులనే నడుపుతామని స్పష్టం చేశారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా బజార్, సోలార్ విద్యుత్ వంటి రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఫ్రీ బస్ జర్నీ, కాలేజీలకు వెళ్లే అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలపై కీలక ప్రకటన చేశారు. అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్రంలో 18 ఏళ్లు నిండి కాలేజీకి వెళ్తున్న అమ్మాయిలకు ఎలక్ట్రికల్ స్కూటీ ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు తాజాగా కాలేజీ చదువుతున్న విద్యార్థినులకు త్వరలోనే ఎలక్ట్రిక్ స్కూటీలు ఇచ్చే ఆలోచన చేస్తున్నామని సీఎం తెలిపారు. త్వరలోనే వాటిని అందజేసే ఆలోచనతో ఉన్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఇచ్చే అవకాశాన్ని అందిపుచ్చుకుని మహిళలు ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం పాల్గొని ఈ మేరకు ప్రకటన చేశారు 'మహిళలకు ఎప్పుడు గుర్తింపు ఇవ్వాలనేదే మా లక్ష్యం. తెలంగాణలోని కీలకమైన శాఖలన్నీ మహిళా అధికారులు సమర్థవంతంగా నడిపిస్తున్నారు. ఇటీవల మావోయిస్టుల లొంగుబాటులోనూ మహిళా అధికారులే కీలక పాత్ర. దేశంలో కులాల మధ్యే కాదు స్త్రీ, పురుషుల మధ్య రకరకాల వివక్ష ఉంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ వివక్ష ఉంది. కానీ అక్కడ కష్టపడే వారికి గుర్తింపు, ముందుకు వెళ్లేవారికి అవకాశం ఉంది. మహిళ ఆర్థిక శక్తి పెరిగినప్పుడే ఏదేశమైనా అభివృద్ధి చెందిన దేశంగా గుర్తింపు పొందుతుంది. ఇండియాలో మహిళల శ్రమకు గుర్తింపు, ఫలితం లేదు. ఇంటి, ఆఫీస్ పనుల్లో చులకన చూసే మాటలు వస్తుంటాయి. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయాలంటే మహిళల టాలెంట్‌ను గుర్తించి వారిని ప్రోత్సహించే బాధ్యత ఆయా సంస్థలపై ఉంది. వ్యక్తులుగా కొన్ని మనం చేయలేం. కానీ వ్యవస్థగా ఆ టాలెంట్?ను గుర్తించి అవకాశం కల్పించవచ్చు. అమెజాన్ లో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ప్రపంచానికి విక్రయించేలా అవకాశం కల్పించాం. ఇందిరా బజార్ ద్వారా లోకల్ టాలెంట్ ను గ్లోబల్ టాలెంట్ గా తీర్చిదిద్దేందుకు అవకాశం కల్పించాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తారని వారిని చిన్నచూపు చూస్తారు. అందుకే వారి చేతనే బస్సులకు యజమానులను చేసి వ్యాపారాల్లో రాణించేలా అవకాశం కల్పించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం స్వయం సహాయం సంఘాలకు అవకాశం ఇచ్చాం. 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్ నగరంలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులే నడుస్తాయి. ఇప్పటికే 500 బస్సులు వచ్చాయి. మరో 2300 ఎలక్ట్రిక్ బస్సులు వస్తాయి. వచ్చే డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్?లో ఒక్క డీజిల్ బస్సు లేకుండా అన్నీ ఈవీ ఏసీ బస్సులు వస్తాయి. ఈ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. పెట్రోల్, డీజిల్ ఆటోలను కూడా ఎలక్ట్రిక్‌గా మార్చుతాం.' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం. ఎన్ని గంటలు చర్చించనున్నారంటే

లోకసభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి గొంతు వినిపించే అవకాశం ఇవ్వకపోవడం, సభ్యులపై మూకుమ్మడి సస్పెన్షన్లే లక్ష్యంగా కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానం ఇప్పుడు దేశవ్యాప్త చర్చకు దారితీసింది. అయితే పది గంటల పాటు దీనిపై సుదీర్ఘ చర్చ జరగనుండగా.. జగదాంబికా పాల్ సారథ్యం వహిస్తున్నారు. సంఖ్యాబలం పరంగా ఎన్డీయేకి ఢోకా లేకపోయినా.. ఈ తీర్మానం ద్వారా స్పీకర్ వైఖరిని ఎండగట్టాలని విపక్షాలు వ్యూహరచన చేశాయి. భారత పార్లమెంటరీ చరిత్రలో అరుదైన ఘట్టం ఆవిష్కృతం అయింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంతో మంగళవారం సభ దద్దరిల్లింది. కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని అధికారికంగా సభలో ప్రవేశ పెట్టగా.. దీనిపై చర్చకు సభాపతి సుముఖత వ్యక్తం చేశారు. ఏకంగా 10 గంటల పాటు సుదీర్ఘ చర్చకు సమయం కేటాయించడంతో దేశవ్యాప్తంగా రాజకీయ ఉత్కంఠ నెలకొంది. విపక్షాల ఆగ్రహానికి కారణాలివే. స్పీకర్ పట్ల విపక్షాలు ఇంతటి కఠిన నిర్ణయం తీసుకోవడం వెనుక అనేక బలమైన కారణాలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి తగిన సమయం, అవకాశం ఇవ్వలేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాగే విపక్షాలకు చెందిన ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం నిరంకుశ చర్యని వారు అభివర్ణించారు. కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబేపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పుబట్టారు. ఈ మేరకు 118 మంది ఎంపీల సంతకాలతో కూడిన నోటీసును విపక్షాలు స్పీకర్ కార్యాలయానికి సమర్పించాయి. ప్రత్యేక సభాపతిగా జగదాంబికా పాల్ సాధారణంగా స్పీకర్‌పైనే అవిశ్వాస తీర్మానం ఉన్నప్పుడు.. ఆయన సారథ్యంలోనే ప్రస్తుతం సభ్యుల మధ్య వాడివేడి చర్చ కొనసాగుతోంది గెలుపెవరిది. చర్చ ముగిసిన తర్వాత సభలో ఓటింగ్ నిర్వహించనున్నారు. తీర్మానం నెగ్గాలంటే సాధారణ మెజార్టీ అంటే 272 ఓట్లు అవసరం. ప్రస్తుతం బీజేపీ కూటమికి 293 మంది ఎంపీల మద్దతు ఉంది. కాంగ్రెస్, ఇతర పక్షాలకు కలిపి 238 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారు. సంఖ్యల పరంగా చూస్తే విపక్షాల తీర్మానం వీగిపోయే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే స్పీకర్ పని తీరును దేశం దృష్టికి తీసుకెళ్లడంలో తాము విజయం సాధించామని విపక్షాలు భావిస్తున్నాయి.

## 'యూరప్ అడిగితే.. ఆయిల్, గ్యాస్ వెంటనే పంపిస్తాం': పుతిన్ బంపరాఫర్

ముఖ్యంగా ఒక్క బ్యారెల్ ధర 100 డాలర్ల మార్కును దాటింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఐరోపాకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ఆసక్తికరమైన ప్రతిపాదన చేశారు. ఆంక్షలు, రాజకీయ విమర్శలు పక్కన పెట్టి.. తమను అడిగితే.. ఇంధన సరఫరాను పునరుద్ధరిస్తామని ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అంతర్జాతీయ సమాజానికి కీలక సంకేతాలు పంపారు. ఐరోపా దేశాలు కోరుకుంటే.. వారికి చమురు, సహజ వాయువును సరఫరా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని సోమవారం ప్రకటించారు. అయితే ఈ సహకారం కేవలం వ్యాపార పరంగా, దీర్ఘకాలిక ప్రాతిపదికన ఉండాలని.. రష్యాపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు తీసుకురాకూడదని ఆయన స్పష్టమైన షరతు విధించారు. మంటలు పుట్టిస్తున్న చమురు ధరలు ఫిబ్రవరి 28వ తేదీన ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు ప్రారంభించినప్పటి నుంచి అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి మొదలైన తర్వాత.. తొలిసారిగా ఈ వారంలో చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కును దాటాయి. దీంతో పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు ఐరోపా దేశాల్లో ఇంధన సంక్షోభ భయాలను మరింతగా పెంచుతున్నాయి ఈక్రమంలోనే ఒక టెలివిజన్ సమావేశంలో మాట్లాడిన పుతిన్. ఆసియాలోని తమ "నమ్మకమైన" భాగస్వాములతో పాటు ఐరోపా సమాఖ్య (ఈయూ) సభ్య దేశాలైన హంగేరీ, స్లోవేకియాకు ఇంధన సరఫరాను కొనసాగిస్తామని చెప్పారు. "ఐరోపా కంపెనీలు లేదా కొనుగోలుదారులు మాతో దీర్ఘకాలిక, స్థిరమైన సహకారాన్ని కోరుకుంటే.. మేము ఎప్పుడూ కాదనలేదు. కానీ అది రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా ఉండాలి. ఐరోపా మాతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉందనే సంకేతాలు మాకు అందాలి" అని ఆయన పేర్కొన్నారు. హంగేరీ ప్రధాని మద్దతు పుతిన్ ఈ వ్యాఖ్యలు చేయడానికి కొన్ని గంటల ముందే, హంగేరీ ప్రధాన మంత్రి విక్టర్ ఓర్బన్ కీలక విన్నపం చేశారు. మధ్యప్రాచ్యంలో యుద్ధం కారణంగా విపరీతంగా పెరుగుతున్న ధరలను అదుపు చేయాలంటే.. రష్యా చమురు, గ్యాస్‌పై ఉన్న ఆంక్షలను ఐరోపా సమాఖ్య వెంటనే ఎత్తివేయాలని ఆయన కోరారు. 2022లో రష్యా నుంచి సముద్ర మార్గంలో వచ్చే చమురుపై ఈయూ నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి రష్యా కేవలం కొన్ని దేశాలకు మాత్రమే పైప్‌లైన్ ద్వారా ఇంధనాన్ని పంపుతోంది. పుతిన్ చేసిన ఈ తాజా ప్రతిపాదన ఐరోపాలోని ఇంధన ధరలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఉక్రెయిన్ వివాదం నేపథ్యంలో ఐరోపా దేశాలు రష్యా ఆఫర్‌ను స్వీకరిస్తాయా లేదా అనేది ఉత్కంఠగా మారింది. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

## "త్వరలోనే యుద్ధం ముగుస్తుంది": ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణలపై డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

ఒకవైపు అమెరికా-ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్ విలవిలలాడుతుంటే.. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధం 'చాలా త్వరగా' ముగిసిపోతుందని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇరాన్ నౌకాదళం, వాయుసేన పూర్తిగా ధ్వంసం అయ్యాయని, వారి సైనిక శక్తి ఇప్పుడు శూన్యమని ట్రంప్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇదే సమయంలో టెహ్రాన్ మాత్రం ఇప్పుడే యుద్ధం మొదలైందంటూ పోస్ట్ చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. పశ్చిమాసియాను వణికిస్తున్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం ముగింపు దశకు చేరుకుందా? అంటే అవుననే అంటున్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఫిబ్రవరి 28వ తేదీన ప్రారంభమైన అమెరికా-ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్ సైనిక శక్తి పూర్తిగా తుడిచి పెట్టుకుపోయిందని, యుద్ధం "చాలా త్వరగా" ముగుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఫ్లోరిడాలోని తన డోరల్ నేషనల్ గోల్ఫ్ క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ట్రంప్ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వద్ద ఏమీ మిగలలేదు: ట్రంప్ ధీమా ఇరాన్ సైనిక సామర్థ్యంపై ట్రంప్ స్పందిస్తూ.. "వారి వద్ద ఇప్పుడు ఏమీ మిగలలేదు. నౌకాదళం లేదు. కమ్యూనికేషన్ వ్యవస్థ ధ్వంసమైంది. వాయుసేన ఉనికి కోల్పోయింది. చివరకు డ్రోన్ల తయారీ కేంద్రాలు కూడా నేలమట్టం అయ్యాయి. సైనిక పరంగా చూస్తే ఇరాన్ చేతులు ఎత్తేసింది" అని పేర్కొన్నారు. మొదట్లో ఈ యుద్ధం నాలుగైదు వారాల పాటు కొనసాగుతుందని ట్రంప్ అంచనా వేసినప్పటికీ.. ఊహించని స్థాయిలో దాడులు ఉంటాయని హెచ్చరించారు. "ఒకవేళ ఇరాన్ అలాంటి ప్రయత్నం చేస్తే.. మేము వారిని ఎంత దారుణంగా కొడతామంటే.. ఆ ప్రాంతం మళ్లీ కోలుకోవడానికి కొన్ని దశాబ్దాలు పడుతుంది" అని స్పష్టం చేశారు. ఇరాన్ విద్యుత్ గ్రిడ్ వంటి కీలక లక్ష్యాలను తాము తదుపరి దాడుల కోసం సిద్ధంగా ఉంచామని బాంబు పేల్చారు. రష్యాతో చర్చలు.. నాయకత్వ మార్పు ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణానంతరం ఆయన కుమారుడు మోజ్తబా ఖమేనీని కొత్త నాయకుడిగా ఎంచుకోవడాన్ని ట్రంప్ తప్పుబట్టారు. ఇరాన్ ప్రజలే తమ నాయకుడిని ఎంచుకోవాలని, వెనిజులా తరహాలోనే ఇక్కడ కూడా అంతర్గత మార్పు రావాలని ఆయన కోరుకుంటున్నట్లు చెప్పారు. ఇదే అంశంపై రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో తాను ఫోన్‌లో కూడా మాట్లాడానని, పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పడానికి పుతిన్ సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని ట్రంప్ వెల్లడించారు. అయితే పెంటగాన్ మాత్రం "యుద్ధం ఇప్పుడే మొదలైంది" అని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం, ట్రంప్ మాటల్లోని వైరుధ్యాలు అమెరికాలో రాజకీయ చర్చకు దారితీశాయి.

## స్కూలుకు వెళ్లేందుకు చిన్నారుల కష్టాలు.. కదిలిపోయిన పవన్ కళ్యాణ్.. గంటల్లోనే..

నెల్లూరు జిల్లా గజ్జెలవారిపల్లెకు చెందిన కొంతమంది విద్యార్థులు తమ ఊరికి రోడ్డు వేయించాలంటూ పవన్ కళ్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. బురదలో నడవలేకపోతున్నాం పవన్ సార్ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియోపై స్పందించిన పవన్ కళ్యాణ్ వెంటనే ఆ ఊరికి రోడ్డు మంజూరు చేయించారు. సోషల్ మీడియాలో తన దృష్టికి వచ్చే సమస్యలపై సత్వరమే స్పందించే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. మరోసారి అదే రీతిలో వ్యవహరించారు. రోడ్డు లేక బడికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న చిన్నారుల సమస్యపై వెంటనే స్పందించారు. వెంటనే వారి గ్రామానికి రోడ్డును మంజూరు చేశారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నెల్లూరు జిల్లా, కొండాపురం మండలంలోని గజ్జలవారిపల్లికి చెందిన విద్యార్థులు సరైన రోడ్డు లేక పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో తాము పడుతున్న ఇబ్బందులు చెప్పుకుంటూ.. పవన్ సర్.. మా ఊరికి రోడ్డు వేయండి అంటూ సోషల్ మీడియాలో వీడియో షేర్ చేశారు. ఈ వీడియో పవన్ కళ్యాణ్ వరకూ చేరగా.. విద్యార్థుల వేదన పవన్ కళ్యాణ్‌ను కదిలించింది. బురద రోడ్డులో నడుచుకుంటూ స్కూలుకు వెళ్లేందుకు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసిన పవన్ కళ్యాణ్.. తక్షణమే అధికారులతో వివరాలు తెప్పించుకుని ఆ ఊరికి రోడ్డు మంజూరు చేయించారు. శుక్రవారం రోజు వీడియో చూసిన పవన్ కళ్యాణ్ వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. రోడ్డు వేయడానికి అంచనాలు రూపొందించి.. వెంటనే గజ్జలవారిపల్లికి రోడ్డు మంజూరు చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. పవన్ ఆదేశాలతో1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం రూ. 86 లక్షల అంచనాలతో శాంక్షన్ ఆర్డర్ జారీ చేశారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే గజ్జలవారిపల్లె నుంచి స్కూలుకు వెళ్లే విద్యార్థులు, పొలాలకు వెళ్లే రైతుల ఇబ్బందులు తీరనున్నాయి. మరోవైపు ఏపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయగిరి నియోజకవర్గంలో పల్లెపండగ 1.0, పల్లెపండగ 2.0 కార్యక్రమాలతో పాటుగా.. సాస్కీ నిధులతో రూ. 55 కోట్లు ఖర్చు చేసి రహదారులు అభివృద్ధి చేశారు. మొత్తం 641 రోడ్లు నిర్మాణం చేపట్టారు. పల్లెపండగ 1.0 కార్యక్రమంలో రూ. 26.6 కోట్లతో 437 రహదారుల పనులు, 2.0లో 200 రహదారుల నిర్మాణం చేపట్టారు. అలాగే 9 కోట్ల రూపాయల సాస్కీ నిధులతో 4 ప్రధాన రహదారులు నిర్మిస్తున్నారు దుత్తలూరు మండలంలోని డికేడీ రోడ్డు నుంచి కొత్తపేట మధ్య 6.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణం జరుగుతోంది అలాగే కొండాపురం మండలంలోని నేకునంపేట, ఇసుకపాలెం మధ్య 5.8 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తున్నారు. సీతారాంపురం మండలంలో కేయూఎస్ రోడ్డు, దేవిశెట్టిపల్లి మధ్య ఓ రోడ్డు, వింజమూరు మండలం రావిపాడు అప్రోచ్ రోడ్డుల నిర్మాణానికి ఇప్పటికే అనుమతులు మంజూరు చేశారు.

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఐఏఎస్

మోకాలి కీలు మార్పిడి శాస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ శైలేష్ డాక్టర్ రామ్ ప్రసాద్ ను అభినందించిన ఐ.టి.డి.ఏ పీ ఓ బి. రాహుల్ ఐఏఎస్

పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ మరియు సిబ్బంది సేవలను ప్రశంసించిన ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఐఏఎస్




**కొత్తగూడెం ఆర్సి/పాల్వంచ, మార్చి 17 (పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** స్థానిక పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో మోకాలు మార్పిడి శాస్త్ర చికిత్స పొందిన ఐ.కవిత పేషంట్ ను మంగళవారం పరామర్శించిన ఐ టి డి ఏ పి. ఓ బి.రాహుల్ ఐఏఎస్ వారి యొక్క ఆరోగ్య పరిస్థితి, చికిత్స విధానంపై పేషెంట్, వారి బంధువులు తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి అరుదైన మోకాలి మార్పిడి శాస్త్ర చికిత్సను కేవలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో చేయడం హర్షనీయమని మోకాలి మార్పిడి శాస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ శైలేష్ కుమార్.డాక్టర్ రామ్ ప్రసాద్ ను చిరు సత్కారం తో అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గల వివిధ వార్డులలోనీ రోగులను వద్దకు స్వయంగా వెళ్లి ఆస్పత్రి సేవల గురించి తెలుసుకున్నారు. ల్యాబ్, వార్డులు, ఓ పీ, ఫార్మసీ, బ్లడ్ స్టోరేజ్ సెంటర్.. మెడికల్ వార్డు. పి ఓ డబ్ల్యు వార్డులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోనీ డాక్టర్లు, సిబ్బంది సేవలను అభినందించారు. ఆస్పత్రి ఆవరణలోని ప్రదేశాలను, మెరుగైన చికిత్స అందిస్తున్న సేవలపై పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ ఎం ఓ డాక్టర్ సోమరాజు దొర ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ కి వివరించారు.

## గ్యాస్ ఏజెన్సీపై ఆకస్మిక తనిఖీ-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్



**కొత్తగూడెం మార్చి 17 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా పౌర సరఫరాల అధికారి డి. వేణుగోపాల్ మంగళవారం సుజాతనగర్‌లోని ఎంఎస్ సూర్య గ్యాస్ ఏజెన్సీ గోదాం మరియు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో ఉన్న ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బుకింగ్ విధానం, పంపిణీ ప్రక్రియలను సమగ్రంగా పరిశీలించారు. సరఫరాలో పారదర్శకత పాటిస్తున్నారా లేదా అన్న విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీ అనంతరం మాట్లాడుతూ వినియోగదారులకు ఎల్పీజీ రీఫిల్ సిలిండర్లను సీనియారిటీ క్రమంలోనే అందజేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరగకూడదని, అలాంటి అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. గ్యాస్ సరఫరాలో ఆలస్యం, అక్రమాలు, ఫిర్యాదులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత విభాగాల అధికారులు మరియు ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్కొండ మండలంలోని ఆయా గ్రామాల్లో కల్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కుల పంపిణీ



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** బాల్కొండ మండలంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మొత్తం 37 చెక్కులను ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లు ఆయా గ్రామాల జి పి ఓ లు అందజేశారు.బాల్కొండ 26, వన్నెల్ బి 2,నాగపూర్ 2, కిసాన్ నగర్ 2, జలాల్పూర్ 1, ఇత్వార్ పేట్ 1, బస్సాపూర్ 1,బోదేపల్లి 1, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్కొండ తహసిల్దార్ శ్రీనివాస్,ఆర్ ఐ గంగాధర్, జీ పీ ఓ లు లక్ష్మీ నారాయణ,రాజేష్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బృహస్పతి టెక్నాలజీస్ సంస్థ ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ విద్యార్థిని విద్యార్థులకు3,45,600 ఆర్థిక సహాయం

**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ విద్యార్థిని విద్యార్థులకు బూట్లు, టై బెల్టులు, మరియు టీ-షర్టులను సరఫరా చేయడం కొరకు బృహస్పతి టెక్నాలజీస్ లిమిటెడ్ సంస్థలో పనిచేస్తున్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండకు చెందిన ఠాకూర్ అరవింద్ సింగ్ యొక్క కుమార్తె ఠాకూర్ అమృత ద్వారా సి ఎస్ ఆర్ కింద 3,45,600 రూపాయల ఆర్థిక సాయం మంజూరైనందుకు ప్రతిష్టాత్మక సంస్థ అయిన బృహస్పతి టెక్నాలజీ సంస్థకు కార్పోరల్ సోషల్ రెస్పాన్సిపాలిటీ కార్యక్రమం పాఠశాలకు సహాయం అందించడానికి ముందుకు వచ్చినందుకు మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మరియు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం ప్రశాంత్ కుమార లు పై ఆర్థిక సాయం అందించడంలో కృషిచేసిన ఠాకూర్ అరవింద్ సింగ్ కు మరియు ఆయన యొక్క కుమార్తె సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఠాకూర్ అమృతలకు మరియు సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న నిందితుల అరెస్టు.



**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా, మార్చి 17:** భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు. 2024 సంవత్సరంలో నమోదైన ఒక కేసులో కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్న ధూ.లింగయ్య మరియు ధూ. రాజు (మహిళ) అను ఇద్దరు నిందితులకు చెన్నూరు కోర్టు నాన్బెయిలబుల్ వారంట్ (ఎన్బీడబ్ల్యు) జారీ చేయగా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు భీమారం పోలీసులు వారిని అరెస్ట్ చేసి చెన్నూరు లోని న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు భీమారం ఎస్సై ధూ .రాజేందర్ తెలిపినారు.

## నాగపూర్ గ్రామంలో కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** బాల్కొండ మండలంలోని నాగపూర్ గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు.సర్పంచ్ హేమలత ఆద్వర్యంలో లబ్ది దారులు ఆరేపల్లి అక్ష్మి,ముండా లక్ష్మీ లకు 100116 రూపాయల పంపిణీ చేయడం జరిగింది.బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి లబ్ది దారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సయ్య, జీ పీ ఓ శేఖర్,సంపత్,నర్సయ్య,కార్యదర్శి వికాస్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులకు గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం వినతి పత్రం.

బీసీ హాస్టల్ స్థలాలను కబ్జాకోరుల నుండి కాపాడాలి.




**పోరు తెలంగాణ పత్రిక శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రతినిధి మార్చి 17:** గోపినగర్ లోని శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ కేశురాంలతో పాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ప్రహరి నిర్మాణం చేపట్టడం లేదని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహానికి రక్షణ లేకపోవడంతో ప్రాంగణం కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బాలుర వసతి గృహం స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ బస్తీల వాసులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.

గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి.

బిజెపి మండల అధ్యక్షుడు టి. యాదీష్.




**మహేశ్వరం, మార్చి 17, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షుడు టి.యాదీష్ తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి నాయకులతో కలిసి డిప్యూటీ తాసిల్దార్ నరేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాదీష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. రైతు భరోసా సరైన సమయానికి అందకపోవడంతో రైతులు తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. వృద్ధాప్య, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన వారికి అందే విధంగా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందె విధంగా చూడాలని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులో ఇచ్చిన సమస్యలు ఇంతవరకు నెరవేర్చలేదని తెలిపారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, జిల్లా కార్యదర్శి ఐలయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దేశ్యానాయక్, మనంపల్లి శ్రావణ్, ఉపేందర్ మోర్చా అధ్యక్షులు పాండు, మాధవ్, రఘువీర్, భరత్, దేవేందర్, శివ, సాయినాథ్, ప్రకాష్, యాదయ్య, కన్నయ్య పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**మహేశ్వరం, మార్చి 17, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** గట్టుపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు. గతంలో సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ని కోరగా ఆయన మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ అధికారులతో మాట్లాడి 25 లక్షల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను ఒప్పించి నిధులను రాబడితే బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంజూరైన నిధులు మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండి పడ్డారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాస్తవాలు చెప్పకుండా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి పాలనను చేశారని విమర్శించారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని వారు ధీమా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ సర్పంచ్ ఎర్ర యాదగిరి, గ్రామ అధ్యక్షుడు అంజయ్య యాదవ్, మాజీ అధ్యక్షులు సాబేర్ నాయకులు సంజీవ, శ్రీనివాసరెడ్డి, మహమ్మద్, జంగయ్య, యాదగిరి, పవన్, చలమారెడ్డి, రమేష్, రాజు, నరసింహ పాల్గొన్నారు.

## మొరం త్రవ్వకాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



**నిర్మల్ / సారంగాపూర్ / మార్చ్ 17 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** జిల్లాలో అక్రమ త్రవ్వకాలపై జరిగే కట్టుదిట్టమైన చర్యల్లో భాగంగా మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ సంయుక్తంగా సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో జరుగుతున్న మొరం త్రవ్వకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మొరం త్రవ్వకాల నిర్వహణ విధానాన్ని పరిశీలించిఅనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అక్రమ త్రవ్వకాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ సంధ్యా రాణి, ఎస్.ఐ శ్రీకాంత్,గ్రామ సర్పంచ్ కరిపే రవళి విలాస్, తదితరులు ఉన్నారు.

## జిల్లాలో గ్యాస్ సిలిండర్ గోదాం పై సంయుక్త తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



**నిర్మల్ / సారంగాపూర్ / మార్చ్ 17 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి:** జిల్లాలోని సారంగాపూర్ మండలంలో ఉన్న ఇండేన్ గ్యాస్ సిలిండర్ల గోదాంను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ కలిసి సంయుక్తంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా గోదాంలో గ్యాస్ సిలిండర్ల నిల్వ, భద్రతా ప్రమాణాలు, సరఫరా విధానం తదితర అంశాలను సమీక్షించారు.అనంతరం అక్కడికి వచ్చిన గ్యాస్ వినియోగదారులతో అధికారులు ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా, వినియోగదారులకు సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్యాస్ పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని గ్యాస్ ఏజెన్సీ సిబ్బందిని కోరారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ సంధ్యా రాణి, ఎస్.ఐ శ్రీకాంత్,తదితరులు ఉన్నారు.

# డిగ్రీ విద్యార్థులు ప్రత్యేక వేసవి కాల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.




**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 17:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల, ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం 7 రోజుల వేసవి కాల ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్. నరేందర్ రెడ్డి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ కార్పొరేటర్ కాకుల వరలక్ష్మి-యువరాజ్, పాత మంచిర్యాల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు మంగళవారం రోజున ప్రారంభించారు, ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్. నరేందర్ రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ అంశాలపై ఏడు రోజులు, అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ లు, ఎం. కుమారస్వామి, కె. రాజయ్య, కళాశాల స్టాఫ్ సెక్రెటరీ ఆర్. గోపాలకృష్ణ, ఎన్సిసి ఆఫీసర్ జాడి మహేష్ కుమార్, రసూల్, కరుణాకర్, రాజు, పాల్గొన్నారు

## నాగపూర్ గ్రామంలో కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** బాల్కొండ మండలంలోని నాగపూర్ గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు.సర్పంచ్ హేమలత ఆద్వర్యంలో లబ్ది దారులు ఆరేపల్లి అక్ష్మి,ముండా లక్ష్మీ లకు 100116 రూపాయల పంపిణీ చేయడం జరిగింది.బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి లబ్ది దారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సయ్య, జీ పీ ఓ శేఖర్,సంపత్,నర్సయ్య,కార్యదర్శి వికాస్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పరాభవనామ ఉగాది పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి



**పోరు తెలంగాణ ప్రతినిధి దుర్గ భవాని:** తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని పరిణయ కన్వెన్స్ హాలు నందు రెడ్డి గర్జన జాగృతి వ్యవస్థాపకులు గుర్రం పాపిరెడ్డి రెడ్డి జాగృతి వ్యవస్థాపకులు ఆధ్వర్యంలో శ్రీ పరాభవనామ ఉగాది పురస్కారాలు వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వచ్ఛందంగా మూడు దశాబ్దాల నుండి సేవలు అందిస్తున్నందుకు ఆధ్యాత్మికంగా సామాజికంగా ప్రజలతో కలిసి పని చేస్తున్నందుకు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మలిరెడ్డి రామిరెడ్డి , యాంకర్ శ్యామల రెడ్డి గుర్రం పాపిరెడ్డి చేతులమీదుగా శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పురస్కారం 2026 కు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు అందుకున్నారు. పురస్కారం అందించినందుకు సంస్థ వ్యవస్థాపకులు గుర్రం పాపిరెడ్డి కి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలియజేసిన బి.యస్ నారాయణరెడ్డి ఉగాది పురస్కారం అందుకున్నందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ఉపాధ్యాయులు తాలూకా గిద్దలూరు తాలూకాలోని అభిమానులు ఎన్జీవో సంఘ సభ్యులు అభినందించారు.

## కొత్తగూడెంజిల్లాలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్య టన



**భద్రాచలం మార్చి 17. పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఈనెల 18 నుండి 20 వరకు మూడు రోజులపాటు భద్రాచలంలో పర్యటిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవా రం ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం నాడు మధ్యాహ్నం దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీ సీతారామచం ద్ర స్వామి వారిని దర్శించుకుంటారని అనంతరం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియమును సందర్శించి ఐటీసీలో రాత్రి బస చేసి గురువారం ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వ హించి అనంతరం పాపికొండల సందర్శ నకు బయలుదేరి వెళ్తారని, పాపికొండల సందర్శన అనంతరం తిరిగి రాత్రి ఐటిసి లో బస చేస్తారని పేర్కొన్నారు. 20వ ఉదయం తిరిగి హైదరాబాదుకు బయలుదేరి వెళ్తారని ఆయన తెలిపారు.


## బాల్కొండ లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోలీస్ కమీషనర్

మనసును పరిశుభ్రం చేసుకునే ఆత్మ పరిశీలన కాలమని తెలిపిన సీ పీ



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని జామ మసీద్‌లో మజీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో చాలా ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య,ఐ పీ ఎస్. ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.కమిటీ నిర్వహించిన దువాలో సీపీ పాల్గొని,అనంతరం ఉపవాస విరమణ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రంజాన్ మాసం విశిష్టతను విశ్లేషణాత్మకంగా వివరించారు.రంజాన్ అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశు భ్రం చేసుకునే ఆత్మ పరిశీలన కాలమని అన్నారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, పేదల పట్ల కరుణా భావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింత ఆవిష్కృతం అవుతాయని చెప్పారు.అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖ సంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు.అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి నిజామాబాదుకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీ జాన్ రెడ్డి, బాల్కొండ ఎస్సై శైలేందర్,మైనారిటీ ప్రెసిడెంట్ శ్రీ మజారుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ శ్రీ సయ్యద్ రియాజుద్దీన్ ,సెక్రెటరీ శ్రీ ఎండి అక్బర్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.సీ పీ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఘనంగా "డమరుకం" గ్రంథావిష్కరణ



**పోరు తెలంగాణ ప్రతినిధి దుర్గ భవాని: హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర భాషా మరియు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో యం.వి.ఆర్ ఫౌండేషన్ సహకారంతో ప్రముఖ సాహిత్య గ్రంథం "డమరుకం" ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, ప్రముఖులు, ఆహ్వానితులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథం: "డమరుకం" రచయిత: జనువాడ రామస్వామి ఈ గ్రంథాన్ని బండారు దత్తాత్రేయ పూర్వ గవర్నర్ (హర్యానా)వేదికపై ఘనంగా ఆవిష్కరించారు. అలాగే గ్రంథం స్వీకర్తగా బి. లక్ష్మీకాంతం (ఐ.ఏ.ఎస్ రిటైర్డ్),పూర్వ కృష్ణా జిల్లా కలెక్టర్ గ్రంథాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సాహితీ ప్రముఖులు, అధికారులు, సాంస్కృతిక రంగానికి చెందిన వ్యక్తులు పాల్గొని గ్రంథంలోని ఆధ్యాత్మికత, సాహిత్య విలువలను ప్రశంసించారు. "డమరుకం" గ్రంథం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. "డమరుకం వంటి ఆధ్యాత్మిక గ్రంథాలు మన సంస్కృతి, విలువలను తరతరాలకు అందించే ముఖ్యమైన సాధనం. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తినిస్తాయి" అని తెలిపారు.

# సర్పంచ్ లసంఘం జిల్లా అధ్యక్షుడిగా గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ ఎన్నిక

**బూర్గంపాడు మార్చి 17 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసిన కిషోర్ శివరాం నాయక్ సారపాక ప్రజల ఆదరణతో " 3 వేలు" పై చిలుకు ఓట్ల మెజారిటీతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఎవరికి రానంత మెజారిటీతో విజయం సాధించి సారపాక మేజర్ గ్రామపంచాయతీ పేరును జిల్లాలోనే మొదటి స్థానంలో నిలబెట్టారు. అంత గొప్ప విజయం పొందిన కిషోర్ శివరాం నాయక్ విజయాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచ్ సంఘం( రిజిస్ట్రేషన్ నెం:- 563/04) వ్యవస్థాపకులు సాధాని భూమన్న యాదవ్ సర్పంచుల సమావేశం నిర్వహించి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి జిల్లాలో468 గ్రామపంచాయతీలు ఉండగా అందులో సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన కిషోర్ శివరాం నాయక్ ని సర్పంచుల జిల్లా సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం సర్పంచ్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డ కిషోర్ శివరాం నాయక్ కి ఘనంగా సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా కిషోర్ శివరాం నాయక్ మాట్లాడుతూ జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడుగా నిమంతులను చేసినందుకుగాను తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సాధని భూమన్న యాదవ్ కు ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు 468 గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేలా ఎమ్మెల్యే ల సహకారంతో ముందుకు తీసుకు వెళ్లేలా కృషి చేస్తానని తన మీద పెట్టుకున్న నమ్మకానికి కష్టపడి విధేయతతో బాధ్యతగా విధి నిర్వహణ కొనసాగిస్తానని తెలియజేశారు సర్పంచుల గౌరవ వేతనం సకాలంలో అందరికీ అందేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బట్టి జిల్లాలో ఉన్న సర్పంచులు అందరికీ వేతనం అందేలా కృషి చేస్తానని తెలియజేశారు తెలంగాణ రాష్ట్రంలోనే భద్రాద్రి జిల్లా అభివృద్ధిలో ముందుకు వెళ్లేలా అందరం కష్టపడి పల్లె గ్రామాలను అభివృద్ధి బాటలోకి తీసుకెళ్దామని



తెలియజేశారు. సర్పంచ్ సంఘం జిల్లా అధ్యక్షుడుగా నియమితులై సారపాక ప్రధాన కూడలి వద్దకు కిషోర్ శివరాం నాయక్ రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు, సారపాక గ్రామపంచాయతీ సిబ్బంది, కిషోర్ శివరాం నాయక్ కి పూలమాలలు వేసి శాలువా కప్పి, టపాసులు పేల్చి ఊరేగింపుగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సారపాక గ్రామపంచాయతీ కార్యాలయానికి తీసుకువెళ్లారు

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించండి

## మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మిడియం బాబురావు

**భద్రాచలం మార్చి 17 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** సామ్రాజ్యవాద దేశాలైన, అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు గతంలో పాలస్తీనా ప్రస్తుతం ఇరాన్ దేశాలపై మరియు వెనిజులా దేశాలపైఆదిపత్యం చెలాయించాలని అక్కడున్నటువంటి ఆయిల్ నిక్షేపాలను మరియు ఇతర ఖనిజాలను తాము స్వంతం చేసుకోవాలని చేస్తున్నటువంటి దాడిని ఖండించాలని మాజీ ఎంపీ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మిడియం బాబు రావు డిమాండ్ చేసినారు. మంగళవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం మీద తాము పెత్తనం చేయాలని ప్రపంచ పోలీసుగా అమెరికా ఏహరిస్తుందని ఆరోపించారు. తాను చెప్పిందే వేదం చేసిందే శాసనం అని భావిస్తూ రెండోసారి అధికారంలోకి వచ్చినటువంటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్నటువంటి తీరును చూస్తుంటే గతంలో రెండవ ప్రపంచ యుద్ధం నాటి పరిస్థితులు ,మరలా కళ్ళ ముందు




కనపడుతున్నాయని బాబురావు అన్నారు. ఆనాడు ఇదే విధంగా హిట్లర్ విర్రవీగి రెండో ప్రపంచ యుద్ధానికి కారకుడై దిక్కులేని చావు చచ్చాడని అదేవిధంగా ట్రంప్ కూడా ప్రపంచం మొత్తం తన గుప్పెట్లోకి తీసుకోవాలని దానికోసం తాను తయారు చేస్తున్న ఆయుధాలను అమ్ముకోవటం కోసం లేని యుద్ధాలను సృష్టించి తన ఆయుధాలను అమ్ముకుంటూ కోట్ల బిలియన్ డాలర్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. అనేక బలహీన దేశాలపై దాడులు చేస్తున్నాడని అన్నారు. . ,. అమెరికాకు మద్దతు ఇవ్వడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని దుబాయ్, ఖతార్ కువైట్, బెహరాన్, యూఏఈ , లాంటి దేశాలు తీవ్రంగా నష్టపోతున్నాయని బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇరాన్ ప్రజలకు అవసరమైన మంచినీటి ప్లాంట్లపై కూడా దాడి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సంక్షోభానికి అమెరికా ఇజ్రాయిల్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు ఇరాన్ అన్ని దేశాల కంటే మనకి అధీ తక్కువ రేటుకు, ఇంధనం సరఫరా పైపులైను ద్వారా భారతదేశానికి డైరెక్ట్ గా సప్లై చేస్తున్నదని రష్యా కూడా తక్కువ రేటుకు ఆయిల్ సరఫరా చేస్తున్నదని కానీ మోడీ ట్రంప్కు గులాశీ గిరి చేస్తూ జీ హుజూర్ అంటూ ట్రంప్ ఏది చెబితే దానికి తలుపుతున్నారని ఎద్దేవ చేశారు..ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కమిటీ సభ్యులు, సున్నం గంగా,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, వైవి రామారావు ,డి లక్ష్మి ,పి సంతోష్, పట్టణ కమిటీ సభ్యులు ,లీలావతి, నాగరాజు,రత్నం , కనక శ్రీ, జీవనజ్యోతి ,ఎస్ అజయ్ కుమార్,యు జ్యోతి, కుంజశ్రీను,, కే రమేష్ ,కోరాడ శ్రీను ,వై పూర్ణ ,ఎంవీఎస్ నారాయణ కాకా రమణ, తదితరులు పాల్గొన్నారు

# నాగపూర్ గ్రామ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్,టై,బెల్ట్ లు మరియు షూస్ పంపిణీ

## క్రమ శిక్షణ,సమానత్వ భావన పెంపొందడంలో కీలక పాత్ర

**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** బాల్కొండ మండలంలోని నాగపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, టై, బెల్టు మరియు బూట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సమానత్వ భావన పెంపొందించేందుకు యూనిఫామ్ లు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రుల,ప్రజా ప్రతినిధుల సహకారం చాలా అవసరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ



పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశ పెట్టడంతో విద్యార్థుల యొక్క సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలు వున్నాయని తెలిపారు.తమ పిల్లలకు యూనిఫామ్ యూనిఫామ్, టై,బెల్టు బూట్లు,అందజేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల నాగపూర్ లో మండల విద్యాశాఖ అధికారి శ్రీ బట్టు రాజేశ్వర్ గారి చేతుల మీదుగా ప్రి-ప్రైమరీ విద్యార్థులకు యూనిఫామ్, టై, బెల్ట్, షూస్ వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాస రవికుమార్,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయురాలు దొండి కృష్ణవేణి, గ్రామ సర్పంచ్ పోలేపల్లి హేమలత లక్ష్మి నారాయణ,ఉప సర్పంచ్ ఎంబరి నర్సయ్య ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆరెపల్లి లక్ష్మి ,పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షులు కస్ప గంగనర్సయ్య ,గ్రామ అభివృద్ధి కమిటీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు...

## ఏకలవ్య పాఠశాల ఏజెన్సీకి కలెక్టర్ హెచ్చరిక

**గుండాల మార్చి 17 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** గుండాల మండలంలో ప్రభుత్వ సేవల నాణ్యతను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా విద్య, వైద్యం, పశుసంవర్ధక మరియు పరిపాలన రంగాలకు సంబంధించిన పలు సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సమయానికి నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. గుండాల మండలం ముత్తాపురం గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులు, ఆర్ఓ వాటర్ ప్లాంట్, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, కంప్యూటర్ ల్యాబ్ తదితర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పాలు సరఫరా, పరీక్షల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. పరిశీలనలో పాఠశాలలో పరిశుభ్రత లోపాలు, కిచెన్ షెడ్‌లో అస్వచ్ఛత, వంట ప్రాంగణంలో నిర్లక్ష్య నిర్వహణ, సిబ్బంది కొరత, కంప్యూటర్ ల్యాబ్‌లో దుమ్ము పేరుకుపోవడం, మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడం వంటి అంశాలను గమనించి కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "రెండు రోజుల్లో పాఠశాలలో ఉన్న అన్ని లోపాలను పూర్తిగా సరిచేయాలి. లేనిపక్షంలో ఏజెన్సీ



గుర్తింపును రద్దు చేసి బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే చర్యలు తీసుకుంటాం" అని కఠినంగా హెచ్చరించారు. ఉదయం వండిన ఆహారాన్ని సాయంత్రం వరకు నిల్వ ఉంచకుండా, ప్రతి భోజనం తాజాగానే వండించి నాణ్యతతో అందించాలని స్పష్టం చేశారు. అనంతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి వారు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. మందుల పంపిణీ గదిలో సిబ్బంది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, కారణాలను ప్రశ్నించారు. మందుల నిల్వ గదిని పరిశీలించి గడువు తేదీలను తనిఖీ చేశారు. మందుల నిల్వ గదిలో ఎయిర్ కండిషనింగ్ సదుపాయం కల్పించడం తో పాటు ఫార్మసిస్ట్‌ను నియమించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజలకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి. అత్యవసర సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వడదెబ్బకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి" అని తెలిపారు. గుండాల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న



తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న ఆర్ఓ ప్లాంట్ రెండు సంవత్సరాలుగా పనిచేయకపోవడాన్ని గమనించి, ఇప్పటికే మంజూరైన కొత్త ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. పర్యటనలో భాగంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మందుల నిల్వలు, రికార్డులు, సిబ్బంది హాజరు, పశువులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై సమీక్షించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ ఖాసీమ్, మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంపీడీవో బాలరాజు, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ నితిన్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ సుధీర్, కస్తూరిబా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావణ సంధ్య, బోధన సిబ్బంది, వైద్య సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు



99 రోజుల ప్రణాళికలో రోడ్డు భద్రతకు ప్రాధాన్యం

సమన్వయంతో ప్రమాదాల నివారణ

జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**పోరు తెలంగాణ మార్చ్ 18,కరీంనగర్ ప్రతినిధి కరీంనగర్ :** వివిధ శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు భద్రతా చర్యలు తీసుకుంటూ ప్రమాదాలు నివారించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ప్రమాదాలు జరిగే చోట్లను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో, రహదారుల్లో రోడ్లు, డ్రైనేజీలు మరమ్మతులు సమయంలో వాహనదారులు గుర్తించేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొన్ని పనులు దీర్ఘకాలం పాటు జరిగే అవకాశం ఉన్నందున అక్కడ వాహన ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాల్లో బాధితులకు తక్షణ వైద్య సాయం అందేలా ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో రోడ్డు భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అందువల్ల అధికారులు రోడ్డు భద్రతపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రమాదకర మలుపులు, సిగ్నలింగ్ పై దృష్టి సారించాలని , రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు




నిర్వహించాలని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో 24 ప్రమాదాలు ఎక్కువగా జరిగే చోట్లు ఉన్నాయని తెలిపారు. హెచ్చరిక బోర్డులు, రోడ్డు వైపు పెరిగిన కొమ్మలు కత్తిరించడం తదితర చర్యల ద్వారా ప్రమాదాలు నివారించాలని సూచించారు. నగరంలో బ్లికింగ్ బల్బులు, జంక్షన్లలో సిగ్నలింగ్, లైటింగ్ వ్యవస్థ కు సంబంధించి పలు సూచనలు చేశారు. జగిత్యాల రోడ్డుకు ఇరు ప్రక్కల పొదలు, కొమ్మలను తొలగించడం ద్వారా ప్రమాదాలను నివారించగలమని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఆర్టీఏ కమిటీ మెంబర్ పడాల రాహుల్, రోడ్లు భవనాల శాఖ ఈఈ నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.






**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా,మార్చి 17, 2026:** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ తో కలిసి సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వెంకట్రావుపేట, దౌడపల్లి, చందారం గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా పట్టాలని, ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. గృహాలు, వ్యాపార సముదాయాల వద్ద చెత్తను రోడ్లపై, మురుగు కాలువలలో వేయకూడదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ పథకం నీటి ట్యాంకుల నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రానున్న వేసవిలో ప్రజలకు నిరంతరంగా నీటిని అందించే విధంగా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పనులను వేగవంతం చేయాలి.

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా,మార్చి 17, 2026 :** అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత పథకం క్రింద చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాల సదనం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేల్పూర్ నుండి అంక్సాపూర్ వరకు బీటి రోడ్డు పనులు ప్రారంభం



**పోరు తెలంగాణ:(చాట్ల జితేంద్ర, వేల్పూర్)** వేల్పూర్ నుండి అంక్సాపూర్ వరకు బిటి రోడ్డు పనులను మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్ మాట్లాడుతూ వేల్పూర్ కు అత్యధికంగా ప్రాధాన్యత ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు అట్లాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్, నాయకులు నరేందర్,రమణ, రాజేశ్వర్,మల్లయ్య,సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తే సహించేది లేదు

## ఆర్వోని వెంటనే సస్పెండ్ చేయాలి

## గద్దల రమేష్

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్

**కొత్తగూడెం ఆర్సి/పాల్వంచ, మార్చి 17(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** పాల్వంచ మండలం దంతెలబోరా ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 1/70 ఏజెన్సీ ఏరియాలో సర్పంచ్, మరియు వార్డులు



ఎస్టీ రిజర్వేషన్ లో భాగంగా కుల ధ్రువీకరణ పత్రం లేకుండా రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్వో సుధాకర్, ఎస్టీ రిజర్వేషన్లు సర్పంచు,వార్డు సభ్యులను ఏ విధంగా నామినేషన్ ఆమోదించారో తెలపాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకై గద్దల రమేష్ మంగళవారం మాట్లాడుతూ నిన్న పేపర్ లో వచ్చిన ఇరప లక్ష్మి కథనానికి స్పందించిన్నారు ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తే ఎంతటి అధికారులు అయిన తప్పు చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు, దీనిపై ఉన్నత అధికారులు వెంటనే స్పందించి, విచారణ జరిపించి ఆర్వోపైన చర్యలు తీసుకోవాలని మరియు ఎస్టీ రిజర్వేషన్లు కుల ధ్రువీకరణ పత్రం లేకుండా నామినేషన్ వేసి గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులను వెంటనే సస్పెండ్ చేసి వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినా గద్దల రమేష్.

# రైతు భరోసా కోసం దరఖాస్తులు ఆహ్వానం



## మండల వ్యవసాయ అధికారి భాస్కర్

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల రైతులకు యాసంగి రైతు భరోసా కొరకు కొత్త గా తేదీ 28.02.2026 లోపు పట్టా పాస్ పుస్తకం వచ్చిన రైతులు, , ఇంతకుముందు రైతు భరోసా నిధులు జమ అవుతున్న రైతులు ఏమైనా బ్యాంకు అకౌంట్ మార్పు కొరకు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు.

# కొత్తపల్లిలో ఘనంగా బీరప్ప పండగ ఉత్సవాలు...

కొత్తపల్లిలో కొత్త కల సంతరించుకున్న బీరప్ప ఉత్సవాలు..







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 17 (పోరు తెలంగాణ న్యూస్);** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ బీరప్ప ఉత్సవాలు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13 నుండి ప్రారంభమైంది. శ్రీ బీరప్ప ఉత్సవాలకు కొత్తపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాలకు భక్తులు తండోపతండాలుగా భారీ సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ఆవరణలో భక్తులకి కురుమ సంఘం వారు సకల సౌకర్యాలు కల్పించారు. మంగళవారం ఊళ్లే వేషాలు, ఎల్లమ్మ కథ తో అందరినీ ఆకట్టుకున్నారు. 18న గారేడి ఆట, 19 న నాగేల్లి కథ, సళ్ళల్లో చేసుడు, 20న బయ్యన్న పండగ, బీరప్ప ఒడి బియ్యం పోయడం జరుగుతుందన్నారు. ఈ పండుగను దృష్టిలో ఉంచుకొని భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కురుమ సంఘం వారు ఉన్నట్లు తెలిపారు.

# కొత్త ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభోత్సవం

సర్పంచ్ గంగిశెట్టి ప్రభాకర్ ఆధ్వర్యంలో





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం నాశీసానిపల్లి సబ్ స్టేషన్ లో 33 కె.వి/11 కె.వి కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను ,ఎస్ సి గంగాధర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.వీరి వెంట గ్రామ సర్పంచ్ గంగిశెట్టి ప్రభాకర్, డి ఈ రాజాబ్రహ్మాచారి ఏ డి ఈ ఆడిచర్ల శ్రీనివాస్ ,తవుటశీ రవీంధర్, ఏ ఈ ధారావత్ మోహన్ నాయక్, ఎస్ ఎల్ఐ రాజయ్య , లైన్మెన్ రాజయ్య,, ఏ ఎల్ ఎం శ్రీధర్ , 33 కె.వి/11 కె.వి అదనపు ట్రాన్స్ ఫార్మర్ మశీజురికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూల సాగర్ రెడ్డి కి నాశీసానిపల్లి గ్రామశీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, దాసరి కోటి, తదితరులు ఉన్నారు. అనంతరం ఎస్ సి గంగాధర్ కి , సర్పంచి కి విద్యుత్ అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ఆర్థిక ఇబ్బందులు తో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న దళిత బిడ్డకు దాతలు సహకరించండి





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, మార్చి17(పోరుతెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం నారాయణరావుపేటకు చెందిన తమ్ముళ్ల శివ నాగ ప్రసాద్ (చంటి) గత నెల రోజుల నుండి తీవ్రమైన అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ ఖమ్మం లోని సురక్ష హాస్పిటల్ లో వైద్యం పొందుతున్నాడు. అతను ఆటో నడిపితే తప్ప ఇల్లు గడవని ఆ కుటుంబం ప్రస్తుతం ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న చంటి అనారోగ్యంతో హాస్పిటల్ పాలు కావడంతో భార్య, ఇద్దరు ఆడపిల్లలు అందినకాడికి అప్పులు తెచ్చి వైద్యం చేయించినప్పటికీ ఇంకా పూర్తిగా కోలుకోలేదు ఇంకా లక్ష రూపాయల వరకు వైద్య ఖర్చులకు అవసరం ఉన్నది కానీ డబ్బులు లేక, వైద్యం చేయించలేక, పెద్దదిక్కును కోల్పోలేక భార్యాపిల్లలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. దయచేసి దాతలు సహకరించాలని కోరుతున్నారు.

# కరాటే ఓవరాల్ ఛాంపియన్ షిప్ గా త్రివేణి





**పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి మార్చి 17:** రెండు తెలుగు రాష్ట్రాల షోటోకాన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీలను స్థానిక ఎంబి గార్డెన్స్ ఖమ్మం నందు, వినోద్ కరాటే అకాడమీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యార్థిని విద్యార్థులు పలు విభాగాలలో బహుమతులను గెలుచుకున్నారు, త్రివేణి కరాటే మాస్టర్ వీరన్న బెస్ట్ రిఫరీ అవార్డును గెలుచుకున్నారు. అలాగే త్రివేణి పాఠశాల ఓవరాల్ ఛాంపియన్షిప్ ను గెలుచుకుంది. త్రివేణి పిల్లలు ఈ అవార్డులు గెలుచుకోవడం పట్ల పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేస్తూ ముున్ముందు జాతీయస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ త్రివేణి పిల్లలు చదువులు ఆటపాటల్లోనే కాకుండా ఇలాంటి స్వీయ రక్షణ విద్యలో కూడా ముందుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ వినోద్ పాల్గొని పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ మాట్లాడుతూ కరాటే స్వీయ రక్షణకు అలాగే శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఈ బహుమతి ప్రదానోత్సవం లో పాఠశాల కరాటే మాస్టర్ వీరన్న వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం

తహసిల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి





**వేములవాడ టౌన్, పోరు తెలంగాణ ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని వేములవాడ పట్టణ బీజేపీ నాయకులు విమర్శించారు. మంగళవారం గ్యారంటీలను తక్షణమే అమలు చేసి ప్రజలకు అందించాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్లు కొండ్లెపు ముత్యం, మైలారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్, రేగుల శ్రీకాంత్, బోనాల శివ, మామిండ్ల లక్ష్మీరాజం రేగుల రాజ్ కుమార్, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్ కుమార్, వివేక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ చవితిలో నిండు అసెంబ్లీలో వందేమాతరం గీతాన్ని అవమానించి బహిష్కరించి వెళ్లిన ఎంఐఎం పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో నివసించాలంటే జాతీయగీతం వందేమాతర గీతం ఆలపించాల్సిందేనని హెచ్చరించారు.

# ఉగాది పర్వదిన వేడుకల కోసం ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయము

వేడుకలకు హాజరుకానున్న కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్

సాయంత్రం దేవాలయానికి రానున్నలి హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ





**పోరు తెలంగాణ మార్చ్ 18,కరీంనగర్ జిల్లా ప్రతినిధి కరీంనగర్ :** కరీంనగర్ లోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతిల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది (తెలుగు నూతన సంవత్సరం) వేడుకల కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో ఉగాది మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. గురువారం తెల్లవారుజామున 4:30 గంటలకు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకపూజ, విశేష అలంకరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుండి ఆలయంలో ఉగాది పచ్చడిని అమ్మవారికి నివేదించి భక్తులకు ప్రసాదంగా అందించడానికి ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అలాగే వేద పండితుల ఆధ్వర్యంలో కొత్త సంవత్సరానికి సంబంధించిన పంచాంగ వివరములు, రాశి ఫలాలు తదితర విశేషాలను తెలుసుకోవడానికి పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని గురువారం రోజున సాయంత్రం 6 గంటలకు ఆలయంలో నిర్వహించనున్నారు. పంచాంగ శ్రవణ కార్యక్రమానికి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామితో పాటు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. శ్రీ మహాశక్తి ఆలయంలో ఉగాది వేడుకలు ఎంతో వైభవంగా ఆధ్యాత్మికత శోభతో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తుండడంతో దేవాలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటున్న దృశ్య, తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. దేవాలయం వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ఉగాది పర్వదిన వేడుకలకు భక్తులు, హిందూ బంధువులు తరలివచ్చి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశా వర్కర్ల కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం







భారీ కేట్లను పక్కకు జరిపి గేటు వద్ద ఆందోళన నిర్వహించిన ఆశ వర్కర్లు, CITU నాయకులు

పోలీసుల దాడిలో గాయపడ్డ ఆశా వర్కర్లు

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోలీస్ కంట్రోల్ రూమ్ సీఐ నరేష్ పై నిర్భయ కేసు నమోదు చేయాలని

సస్పెండ్ చేసే అరెస్టు చేయాలని డిమాండ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: మార్చి 17. పోరు తెలంగాణ న్యూస్:** సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు డిమాండ్ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది ధర్నాకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో ఆశ వర్కర్లు సిఐటియు నాయకులు భారీ కేట్లను తోసేసి కలెక్టరేట్ గేటు ముందుకు చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగి పలువురు ఆశా వర్కర్లకు గాయాలయ్యాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే చంద్రశేఖర్ ముదం అరుణ్ లు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపుదామని వెళితే పోలీసుల అత్యుత్సాహం వల్ల ఉద్రిక్తత కి దారితీసిందని పోలీస్ కంట్రోల్ రూమ్ సీఐ నరేష్ మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించాడని ఇష్టానుసారంగా బూతులు మాట్లాడుతూ దౌర్జన్యం చేశాడని మహిళలను చూడకుండా చేతులు పట్టుకొని లాగేస్తూ తాకుతూ అసభ్యంగా ప్రవర్తించాడని వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 48 గంటలుగా ఆశా వర్కర్లు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు నిరసన తెలిపిన కానీ పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఇప్పుడు మరవడం సరైన పద్ధతి కాదని అన్నారు వెంటనే ఆశ వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని లెప్రసీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల చలో హైదరాబాద్ కీ పిలుపునిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నరసింహులు సత్యం మోహన్ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిర రాజశ్రీ నాయకులు మమత లావణ్య గీత లలిత ఎల్లారెడ్డి మంజుల అనిత ప్రమీల వనిత భాగ్యలక్ష్మి లత సుధారాణి పద్మ గంగమణి మణెమ్మ యశోద పుష్ప నాగమణి కామేశ్వరి శశికళ తదితరులు పాల్గొన్నారు

# స్పష్టమైన ఓటరు జాబితా తయారీకి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్





**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి//మార్చి 17, 2026:** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు దేశ్ పాండే లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం త్వరలో ప్రారంభం కాబోతుందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ పార్టీ తరఫున బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా 2002 ఓటర్ జాబితాకు 2025 ఓటర్ల జాబితాను మ్యాపింగ్ చేసి ఎలాంటి పొరపాట్లు లేని ఓటరు జాబితా సిద్ధం చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మరణించిన, షిఫ్ట్ అయిన ఓటర్లను జాబితా నుంచి తొలగించడంలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించడం ద్వారా సహకరించాలని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లుగా నియమించబడిన వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డబల్ ఓటు ఎవరికైనా ఉన్నట్లయితే వారు స్వచ్ఛందంగా తమ ఒక ఓటును తొలగించుకోవాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ముస్లీంల స్మశాన వాటికలో పందులను నిర్మూలించాలి


జిల్లా కలెక్టర్, మేయర్‌లకు ఫిర్యాదు

మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా



**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, మార్చి17(పోరుతెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** పాల్వంచ పట్టణంలోని నటరాజ్ సెంటర్‌లో ఉన్న ముస్లింల స్మశాన వాటికలో పందుల సంచారం పెరిగిపోవడంతో పాటు అక్కడే పందులను కాల్చడం, కోయడం మరియు పంది మాంసం విక్రయించడం జరుగుతుండటంపై మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై మంగళవారం జిల్లా కలెక్టర్ మరియు మేయర్‌లకు ఫిర్యాదు చేశారు. సుమారు 75 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ స్మశాన వాటికలో ముస్లింల పూర్వీకుల సమాధులు ఉన్నాయని, ప్రతి శుక్రవారం అలాగే రంజాన్, బక్రీద్ వంటి పవిత్ర పండుగల సమయంలో కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి పుష్పాంజలి ఘటించి ప్రార్థనలు చేయడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు. అయితే కొంతమంది పందుల పెంపకదారులు తమ వ్యాపారానికి ఈ స్మశాన వాటికను అడ్డాగా మార్చుకోవడంతో ముస్లింల మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని అన్నారు. గతంలో అధికారులు స్మశాన వాటిక చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించినప్పటికీ, కొంతమంది దానిని తొలగించి పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేస్తూ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఈ నెల 21న పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు జరగనున్న నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించి పందుల పెంపకందారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్మశాన వాటికను రక్షించే చర్యలు చేపట్టి ముస్లింల మనోభావాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ మరియు మేయర్‌లను కోరారు.

# రాత్రి భోజనం అనంతరం కడుపు ఉబ్బరంగా ఉంటుందా అయితే అందుకు కారణాలు ఇవే



ప్రస్తుత తరుణంలో జీర్ణ సమస్యలు అనేవి చాలా మందికి కామన్ అయిపోయాయి. అప్పుడే పుట్టిన శిశువులు కూడా జీర్ణ సమస్యల బారిన పడుతున్నారు. గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం, మలబద్ధకం, గుండెల్లో మంటగా అనిపించడం.. ఇలాంటివన్నీ జీర్ణ సమస్యలుగా చెప్పవచ్చు. అయితే వీటిల్లో ఒకటి వచ్చిందంటే మిగిలినవి కూడా ఆటోమేటిగ్గా వచ్చేస్తాయి. కనుక ఏ జీర్ణ సమస్య వచ్చినా దాన్ని తగ్గించుకోవాలి. లేదంటే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. ఇక చాలా మందికి రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కడుపు ఉబ్బరంగా ఉంటుంది. దీంతోపాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తుంటాయి. అయితే ఇందుకు పలు ప్రధాన కారణాలు ఉంటాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొవ్వు పదార్థాలను తినడం..


రాత్రి పూట చాలా మంది కొవ్వు పదార్థాలను తింటుంటారు. అయితే వీటిని రాత్రి పూట తినకూడదు. రాత్రి భోజనంలో కొవ్వు పదార్థాలను తింటే అవి సరిగ్గా జీర్ణం కావు. పేగుల్లో కదలికలు సరిగ్గా ఉండవు. జీర్ణాశయంలోనే కొవ్వు పదార్థాలు ఎక్కువ సమయం పాటు ఉంటాయి. ఇలా దీర్ఘకాలంలో రాత్రి పూట కొవ్వు పదార్థాలను తినడం వల్ల కడుపు ఉబ్బరం వస్తుంది. దీన్ని అజీర్తి కారణంగా వచ్చిన కడుపు ఉబ్బరం అని చెప్పవచ్చు. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే ఈరకంగా కడుపు ఉబ్బరం వస్తుంది. ఇక కొందరికి పాలు లేదా పాల ఉత్పత్తులు పడవు. పాలలో ఉండే లాక్టోజ్ అనే పదార్థం కారణంగా ఆయా ఉత్పత్తులను తీసుకున్నప్పుడు సరిగ్గా జీర్ణం కావు. ఇవి గ్యాస్ ట్రబుల్ ను కలగజేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. మీరు పాలు లేదా పాల ఉత్పత్తులను తీసుకున్నప్పుడు కడుపు ఉబ్బరం వస్తుంటే వాటి వల్లే ఆ సమస్య వస్తుందని గమనించాలి.

### ఫైబర్‌ను తీసుకోవడం..

కొందరికి ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకుంటే పడదు. అజీర్తి, గ్యాస్ ఏర్పడుతాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తీసుకుంటే కడుపు ఉబ్బరం ఏర్పడితే ఆయా ఆహారాలను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేయాలి. దీంతో సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే శీతల పానీయాలు, సోడాలను తాగడం వల్ల కూడా కొందరికి పడవు. ఫలితంగా గ్యాస్ ట్రబుల్ సమస్య ఏర్పడుతుంది. ఇది పొట్ట ఉబ్బరాన్ని కలగజేస్తుంది. అదేవిధంగా సోడియం అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా సరిగ్గా జీర్ణం అవకపోతే గ్యాస్ ఏర్పడి పొట్టలో ఉబ్బరం వస్తుంది. దీంతోపాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తాయి.

# నిర్జలీకరణ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..
# వెంటనే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి..






చాలా సార్లు మనం తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపము. దీనివల్ల శరీరం నిర్జలీకరణ సమస్య బారిన పడుతుంది. ఈ సమయంలో తలతిరుగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఎక్కువగా శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు జరుగుతుంది. కనుక శరీరంలో నిర్జలీకరణ సమస్య రాకుండా ఉండటానికి పొరపాటున కూడా కొన్ని రకాల ఆహార పదార్థాలను తినొద్దు. ఎందకంటే కొన్నిరకాల ఆహార పదార్థాలను ఎందుకు తినొద్దో తెలుసుకుందాం. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ క్రైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ క్రైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.

వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది. చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది.



కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి. బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి.

## ఈ తప్పులు చేస్తున్నారా..? అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే.. ఇక ముమ్ముందు కష్టమే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? అనే విషయాలను తెలుసుకోండి.. ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం %-% తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు..

### ఎముకలు బలహీనంగా మారడానికి కారణాలేమిటి?

సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఆంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు. కాల్షియం విటమిన్ డి లోపం ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో పాటు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి. శారీరక శ్రమ లేకపోవడం ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ పులీన్ కుమార్ వివరిస్తూ.. రోజంతా కూర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముకలు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం మద్యపాన వ్యసనం ధూమపానం మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా, ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు,



మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది. వయస్సు హార్మోన్లలో మార్పులు స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి. దీని వలన ఎముకల సాంద్రత తగ్గుతుంది. పురుషులలో కూడా, వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఎముకలు బలహీనపడటం లక్షణాలు ఏమిటి? ఎటువంటి కారణం లేకుండా కీళ్లలో నొప్పి, వీపు లేదా నడుములో నిరంతరం నొప్పి, ఎత్తు క్రమంగా తగ్గడం, చిన్న గాయాలలో కూడా ఎముకలు విరగడం, త్వరగా అలసిపోయినట్లు అనిపించడం, శరీరం వంగిపోయినట్లు అనిపించడం వంటివి ఉంటాయని డాక్టర్ ఆంచల్ ఉప్పల్ తెలిపారు.. ఎముకలను బలోపేతం చేయడానికి మార్గాలు ప్రతిరోజూ కనీసం 15-20 నిమిషాలు ఎండలో కూర్చోండి. కాల్షియం విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి రోజులో కొద్దిసేపు నడవండి లేదా తేలికపాటి వ్యాయామం చేయండి. ధూమపానం మద్యం నుండి దూరంగా ఉండండి మీ వైద్యుడు సూచించిన విధంగా ఎముక సాంద్రత పరీక్షలను క్రమానుగతంగా చేయించుకోండి.

## నల్లగా ఉన్నాయని తీసిపారేయకండి..
## సర్వరోగ నివారిణి.. లాభాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వంటగదిలో మన ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఔషధ సుగంధ ద్రవ్యాలు దాగి ఉన్నాయి.. అలాంటి ఒక ఔషధ నిధి పిప్పలి (పిప్పళు ్ల).. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను నివారించడంలో ప్రయోజనకరంగా ఉండే అద్భుతమైన ఆయుర్వేద ఔషధం అని నిపుణులు చెబుతున్నారు. పిప్పలి.. దీన్ని మనం తెలుగులో పిప్పళ్లు అని కూడా పిలుస్తాం.. ఇంకా పిప్పళ్లని ఆంగ్లంలో లాంగ్ పెప్పర్ అంటారు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. దీనికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నందున, ఇది నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. పిప్పళ్లను చరక సంహితలో ఒక ముఖ్యమైన ఔషధంగా వర్ణించారు.. దీనిని అనేక వ్యాధులలో ఉపయోగిస్తారు.

### పిప్పలి ప్రయోజనాలు

పిప్పళ్లు దగ్గు, శ్వాసకోశ వ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి.. సుశ్రుత సంహితలో, దీనిని దహన్ ఉపకర్ణ అని పిలుస్తారు.. అంటే చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడే ఔషధం. వాస్తవానికి, ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. మొటిమలు, మొటిమలు, దురద వంటి సమస్యలను తొలగిస్తుంది.

### సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు

ఆయుర్వేదం ప్రకారం.. పిప్పళ్లు.. పైపెరేసి కుటుంబానికి చెందిన పుష్పించే తీగ, దీని పండ్ల కోసం పెంచుతారు. దీనిని సాధారణంగా ఎండబెట్టి సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. పొడవాటి మిరియాలు దాని దగ్గరి బంధువు పైపర్ నిగ్రమ్ కంటే రుచిగా ఉంటాయి.. కానీ తియ్యగా.. తక్కువ ఘాటుగా ఉంటాయి.. ఇది మనకు నలుపు, ఆకుపచ్చ, తెలుపు మిరియాలను ఇస్తుంది. ఇది జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది.. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

### గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలి..

దీనిని రోగనిరోధక శక్తిని పెంచేది అని కూడా అంటారు. ఇది జీర్ణవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థను నియంత్రణలో ఉంచుతుంది. దీని స్వభావం వేడిగా ఉంటుంది.. అందుకే గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఆయుర్వేదం ప్రకారం, పిప్పలి ఉబ్బసం, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం శ్లేష్మం తొలగించడంలో సహాయపడుతుంది.

### ఎలా తినాలి?

పిప్పలి జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది.. మూత్ర వ్యాధులను కూడా నయం చేస్తుంది. సాధారణంగా, దీనిని చాలా వంటకాల్లో ఉపయోగిస్తారు. 1/4 నుంచి 1/2 టీస్పూన్ తేనె లేదా వేడి నీటితో తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.. అయితే.. దగ్గు జలుబు సమయంలో మింగడంలో ఇబ్బంది ఉంటే, నీటిలో వేసి మరిగించి త్రాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. ఇది కూడా సాధ్యం కాకపోతే, వైద్యుడి సలహా మేరకు, మీరు దానిని క్యాప్సూల్ టాబ్లెట్ రూపంలో ఉపయోగించవచ్చు.

## మీరు సూపరండి బాబూ.. 40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు.. ఎలానో తెలుసా..



40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు. లండన్ చెందిన ఆ డాక్టర్ మూడు కీలక సప్లిమెంట్ల సీక్రెట్‌ను రివీల్ చేసి హాట్‌టాపిక్ అయ్యారు. ఇంతకీ.. ఎవరా డాక్టర్?... కుర్రాడిలా మారిపోయేలా చేసిన ఆ మూడు కీలక సప్లిమెంట్లు ఏంటి?... డాక్టర్ ఏం చెప్పారు.. ఈ వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. సాధారణంగా 41 ఏళ్లు వచ్చేసరికి చాలామంది మధ్య వయస్సుతో అలసటకు గురవుతుంటారు. కానీ.. ఇదిగో ఈ ఫొటోలోని మహమ్మద్ ఇనాయత్ అనే లండన్‌కు చెందిన ఓ ప్రైమరీ కేర్ డాక్టర్ మాత్రం అలాంటి అంచనాలను తారుమారు చేశారు. ప్రత్యేకమైన ఆహారం తీసుకుంటూ తన వయస్సును 24 ఏళ్లుగా మార్చుకుని ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. అతని ఒరిజినల్ ఏజ్ 41 ఏళ్లు కాగా.. దానిని 17 ఏళ్లు తగ్గించుకుని యంగ్ డైనమిక్‌గా ప్రచారంలోకి వచ్చారు. అయితే.. ఈ మార్పులకు కారణం మాత్రం తాను తీసుకునే ఆహారమేనంటూ ఫుడ్ సీక్రెట్‌ను రివీల్ చేశారు డాక్టర్ ఇనాయత్. కేవలం ఫుడ్‌తోపాటు.. రోజువారీ ఆరోగ్య పర్యవేక్షణ, వ్యక్తిగత జీవనశైలిలోనే మార్పులు చేసుకున్నట్లు తెలిపారు. డాక్టర్ ఇనాయత్ తన శరీరాన్ని ఏడేళ్లుగా ఒక డేటా ల్యాబ్‌గా మార్చుకున్నారు. ప్రత్యేక ఆహారం తీసుకోవడంతోపాటు.. నిద్రపోవడం, మేల్కోవడం లాంటి రోజువారీ కార్యకలాపాల కోసం ప్రత్యేక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించారు. తరచూ వివిధ రకాల టెస్టులు చేయించుకుంటూ లైఫ్‌ను ట్రాక్ చేసుకుంటూ వచ్చారు. ప్రధానంగా.. ఫోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్, మెగ్నీషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లను రోజువారీగా వాడినట్లు మహమ్మద్ ఇనాయత్ తెలిపారు. ఆయా సప్లిమెంట్లు ఎందుకు వాడాల్సి వచ్చిందో కూడా వివరించారు. తనకు మిథైలేషన్ జన్యులోపం కారణంగా పోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్ వాడినట్లు చెప్పారు. వీటి వినియోగంతో మానసిక స్థితి మెరుగుపడి.. మెదడు ఆరోగ్యం పనిచేస్తుందన్నారు డాక్టర్ ఇనాయత్. అలాగే.. కండరాల నొప్పి.. నిద్రలేమికి విరుగుడుగా మెగ్నీషియం తీసుకున్నట్లు తెలిపారు. ఇక.. గుండెను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు గాను ఒమేగా-3ని వినియోగించినట్లు తెలిపారు. మొత్తంగా.. ప్రత్యేక సప్లిమెంట్ల ద్వారా 17ఏళ్ల ఏజ్‌ను తగ్గించుకున్న లండన్ డాక్టర్ ఇనాయత్ నేచర్ ఏజింగ్ అధ్యయనం ఆసక్తి రేపుతోంది. ఇనాయత్ లండన్‌లోని లాంగ్వేజ్ క్లినిక్ వ్యవస్థాపకుడుగా.. అలాగే.. ప్రాథమిక సంరక్షణ వైద్యుడిగా.. సేవలందిస్తున్నారు.

## చేప గుడ్లు తింటున్నారా..?
## అయితే, మీ శరీరంలో జరిగేది ఇదే..!



నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఎక్కువగా తింటూ ఉంటారు. అలాగే, చేపలతో పాటు వాటి గుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. కానీ, చేప గుడ్లను తరచూ తినటం వల్ల శరీరంలో కలిగే మార్పులు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఎప్పుడైనా ఆలోచించారా..? పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ చేప గుడ్లలో ప్రధానంగా మెగ్నీషియం, ఫాస్ఫరస్, విటమిన్ డి, కాల్షియం ఉంటాయి. చేప గుడ్లు తినే అలవాటు కూడా చాలామందిలో ఉంటుంది. ఈ గుడ్లలో పోషకాలు ఉంటాయి. పొటాషియం కలిగి ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. అయితే లోబీపీతో బాధపడేవారు తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుండె ఆరోగ్యానికి కూడా చేప గుడ్లు ఎంతో ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. తరచూ చేప గుడ్లు తినటం వల్ల గుండె ప్రమాదాలు దరి చేరకుండా తప్పిస్తాయి. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ మెదడు పనితీరును మెరుగు చేస్తుంది. అంతేకాదు చేప గుడ్ల వల్ల కంటి ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. చేప గుడ్లలోశరీరానికి అవసరమైన న్యూట్రిషన్లు, బి 12, డి, ఎ తదితర విటమిన్లు, మినరల్స్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. మతిమరపు సమస్య ఉన్నవారు, అల్జీమర్స్ పేషెంట్లు కూడా క్రమం తప్పకుండా చేప గుడ్లను తినటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. చేప గుడ్లలో లభించే విటమిన్ ఏ కంటి చూపు మెరుగుపరచడంలో సాయపడుతుంది. చేపలు, వాటి గుడ్లు తినటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి రక్తం శుద్ధి చేస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి చేపగుడ్లు బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. రెగ్యులర్‌గా చేప గుడ్లు తింటే బీపీ సమస్య తగ్గుతుంది. చేప గుడ్లలో ఉండే విటమిన్ డి తో ఎముకలు, దంతాలను దృఢంగా మారతాయి. చేప గుడ్లు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. వీటితో చర్మానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. వృద్ధాప్యాన్ని దూరం చేస్తుంది. శరీరానికి అవసరమైన పాళ్లలో అయోడిన్ ఉంటుంది. హార్మోన్ బ్యాలెన్స్‌కి, జీర్ణక్రియకు ఇది ఉపయోగపడుతుంది. కండరాల ఎదుగుదలకు చేపగుడ్లు ఉపయోగపడతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది ఈ కూరగాయ బెస్ట్ ఇమ్యూనిటీ బూస్టర్.. తరచూ తింటే ఇలాంటి సమస్యలన్నీ తరచూ కలలో పాములు కనిపిస్తున్నాయా..? ఏం జరుగుతుందో తెలిస్తే.. తమషా కాదు..! సర్వ రోగాలకు దివ్యౌషధం ఈ ఆకు.. ప్రయోజనాలు తెలిస్తే.. మరో హనీమూన్ జంట మిస్సింగ్..13 రోజులైనా దొరకని ఆచూకీ.ఏం జరిగిందంటే ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

## ఈ వస్తువులు అప్పుగా అయినా సరే.. ఉచితంగా అయినా సరే అస్సలు తీసుకోకూడదు..! ఎందుకో తెలుసా..?



వాస్తు శాస్త్రం ప్రకారం.. కొన్ని వస్తువులను ఉచితంగా లేదా అప్పుగా తీసుకుంటే ఇంట్లో నెగెటివ్ శక్తి నిండిపోతుంది. ఇది మనకు తెలియకుండానే డబ్బు సమస్యలు, అనారోగ్యం, కుటుంబ కలహాలు వంటివి తెస్తుందని నమ్మకం. ఈ ఆచారాలు చాలా కాలం నుంచి ఉన్నా వాటి వెనుక ఉన్న అర్థం తెలుసుకోవడం చాలా ముఖ్యం. శాస్త్రం ప్రకారం ఉప్పు శని గ్రహానికి గుర్తు. దాన్ని ఇతరుల నుంచి ఉచితంగా తీసుకుంటే శని దోషం వస్తుందని నమ్ముతారు. ఇది ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు తెచ్చే అవకాశం ఉంది. అందుకే ఉప్పును ఎప్పుడూ ఉచితంగా తీసుకోకుండా కొనుగోలు చేయాలి. ఇతరులకూ ఉచితంగా ఇవ్వకుండా జాగ్రత్త పడాలి. కొంతమంది బంధువులు, స్నేహితులు డబ్బుల పర్సును బహుమతిగా ఇస్తారు. కానీ వాస్తు నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇతరులు ఇచ్చిన పర్సును వాడటం వల్ల డబ్బు విషయంలో ఇబ్బందులు రావచ్చు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు కాకుండా ఇతరులు ఇచ్చిన పర్సులను వాడటం వల్ల ఆదాయంలో స్థిరత్వం ఉండకపోవచ్చు. ఇతరులు ఉపయోగించిన హ్యాండ్ కర్చీఫ్ లు తిరిగి తీసుకోవడం మంచిది కాదు. వాస్తు నియమాల ప్రకారం ఇవి మన ఇంటికి, మనశ్శాంతికి చెడు చేస్తాయి. ఇలా చేయడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య గొడవలు, అపార్థాలు ఏర్పడే అవకాశం ఉంది. ఎవరైనా వాడిన గడియారాన్ని తీసుకుని వాడటం వల్ల వారి కాలచక్రం కూడా మనపై ప్రభావం చూపుతుందని నమ్మకం. ముఖ్యంగా ఆ గడియారం వాడినవారు గతంలో ఇబ్బందుల్లో ఉంటే.. వాటి చెడు ప్రభావం మనకూ వస్తుందని వాస్తు చెబుతోంది. అందుకే ఉపయోగించిన గడియారాలను తీసుకోవడం మానుకోవాలి. ఇంట్లో వాడే అగ్గిపెట్టెలు, లైటర్లు వంటి వాటిని ఇతరుల నుంచి ఉచితంగా తీసుకోవడం వల్ల కుటుంబంలోని శాంతి దెబ్బతినే అవకాశం ఉంది. వాస్తు ప్రకారం దీని వల్ల మన ఇంట్లో గొడవలు, వాదనలు, భావోద్వేగ సమస్యలు పెరుగుతాయని చెబుతారు. ఇది రాహు గ్రహ దోషాన్ని కూడా ప్రభావితం చేస్తుందని నమ్మకం ఉంది.